
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
గురువారం
7 ఆగస్టు 2025
పేజీలు : 08
Follow :

# కుంటిసాకులతో ఇంటికి..!

## తప్పించుకొని సెలవుల్లో సర్కిల్ -18 ఏసిపి




- ఉన్నతాధికారులకు సమాధానం చెప్పలేక ముఖంచాటేసిన ఇంజ శ్రీనివాస్
- తప్పుడు సమాచారం ఇస్తూ కాలయాపన చేస్తున్న వైనం
- అక్రమార్కుల వైఖరితో ఇబ్బందులు పడుతున్న సెక్షన్ అధికారులు
- ఏసిపిపై తిరగబడుతున్న అక్రమ నిర్మాణదారులు




*అక్రమ నిర్మాణాలపై "జనంసాక్షి" దినపత్రిక వరుస కథనాలు ప్రచురించిన విషయం విదితమే. కథనాలపై జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు స్పందించినా టౌన్ ప్లానింగ్ అధికారుల్లో మాత్రం చలనం రావడం లేదు. అక్రమ నిర్మాణాలపై కథనాలు వచ్చిన వెంటనే తూతుమంత్రంగా ఒకటో రెండో అక్రమ నిర్మాణాలను సీజ్ చేసి ఉన్నతాధికారులకు తప్పుడు సమాచారం చెప్పి కల్లబొల్లి మాటలతో దాటవేసే ధోరణిలో వ్యవహరిస్తున్నారు. మిగతా వాటికి నోటీసులు ఇచ్చి తమ పని అయిపోయినట్లు సర్కిల్ -18 టౌన్ ప్లానింగ్ అధికారులు చేతులు దులుపుకున్నారు.*

**ఖైరతాబాద్, ఆగస్టు 6 (జనంసాక్షి) :** సర్కిల్ -18లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి నివేదిక (ఏటిఆర్) ఇవ్వాలని సర్కిల్ -18 టౌన్ ప్లానింగ్ ఏసీపి ఇంజ శ్రీనివాస్ కు ఉన్నత అధికారులు ఆదేశించారు. అయినప్పటికీ రోజుల తరబడి కాలయాపన చేస్తూ ఉండడంతో ఉన్నతాధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో అక్రమ నిర్మాణాలపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఏసీపీ ఇంజ శ్రీనివాస్ తెలివిగా కుంటి సాకులు చెబుతూ సెలవుపై వెళ్లారు. ప్రస్తుతం టౌన్ ప్లానింగ్ లో ఉన్న సెక్షన్ అధికారులు సైతం ఏం చేయాలో తెలియని పరిస్థితుల్లో ఉన్నారు. ఏసిపి ఇంజ శ్రీనివాస్ పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టకపోవడంతో సెక్షన్ అధికారులకు పాలుపోవడం లేదు. ఉన్నతాధికారులకు సమాధానం చెప్పలేక ముఖం చాటేసి సెలవు తీసుకుని వెళ్లడంపై పలు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలోనే అక్రమ నిర్మాణదారులకు కోర్టు నుండి స్టే తెచ్చుకోమని ఉచిత సలహాలు ఇస్తున్నారని విశ్వసనీయమైన సమాచారం. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకుండా ఎసిపి ఇంజ శ్రీనివాస్ ఎంత చాకచక్యంగా సెలవుపై వెళ్లడంపై ఉన్నతాధికారులు ఇతనుపై వచ్చిన ఆరోపణలు వాస్తవమేనని గుర్రాకుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు సర్కిల్ -18 టౌన్ ప్లానింగ్ లో జరుగుతున్న అక్రమాలపై ఒక కమిటీని ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

### సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాపై

## పారా సైక్లిస్టుల పిటిషన్

**వివక్ష, నిర్లక్ష్యం, పక్షపాత వైఖరికి వ్యతిరేకంగా..ఢిల్లీ హైకోర్టులో రిట్ పిటిషన్**



**హైదరాబాద్, ఆగస్టు 6 (జనం సాక్షి):** సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (సీఎఫ్ఐ) అనుసరిస్తున్న వివక్ష, నిర్లక్ష్యం, పక్షపాత వైఖరికి వ్యతిరేకంగా భారత పారా సైక్లిస్టులు ఢిల్లీ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. అంతర్జాతీయ పతక విజేత ఆర్యవర్ధన్ చీలంపల్లి నేతృత్వంలో భారతదేశానికి చెందిన ప్రముఖ పారా సైక్లిస్టులు ఈ రిట్ పిటిషన్ వేశారు. ఈ సందర్భంగా ఆర్యవర్ధన్ మాట్లాడుతూ ఆర్హత సాధించినా ప్రపంచ చాంపియన్షిప్‌లో పాల్గొనడానికి అవకాశం ఇవ్వలేదన్నారు. దీంతో ఆసియా గేమ్స్, కామన్వెల్త్ గేమ్స్‌లలో పాల్గొనే అవకాశాలు తప్పిపోయే ప్రమాదం ఉందన్నారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాకు ఫిర్యాదు చేస్తే ఆ ఫిర్యాదును ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారికి పంపించడం ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు. ఇది మా కోసం కాదని, భారత్‌లో పారా స్పోర్ట్స్ భవిష్యత్తు కోసం న్యాయం కోరుతున్నామని పేర్కొన్నారు. సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాపై స్వతంత్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవస్థలో ఉన్న అవినీతికి చరమగీతం పాడాలని కోరారు. పారా సైక్లిస్టులు ప్రస్తావించిన ముఖ్య సమస్యలు.. 2026 పారా సైక్లింగ్ వరల్డ్ కప్‌కు బిడ్ వేయడాన్ని అధికారులు నిరాకరించడం, అథ్లెట్లు క్లాసిఫికేషన్ ప్రక్రియలో ఆలస్యం వల్ల ఎనిమిది పతకాలు కోల్పోవడం, ట్రయల్స్ లేకుండా అధికారులు తమ పిల్లలను పంపించడం, పారా సైక్లిస్టుల విజయాలను అధికారిక ప్లాట్‌ఫాంలపై నమ్మదగని విధంగా పెట్టకపోవడం, తప్పులను అంగీకరించినా, రాతపూర్వకంగా బాధ్యత తీసుకోకపోవడం తదితర ఉన్నాయి.

## ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**ఎంపీడీవో వెంకన్ గౌడ్,తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్ గౌడ్**



**బొంరాస్ పేట,ఆగస్టు 6 (జనం సాక్షి):** తెలంగాణ సిద్ధాంతకర్త, ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపీడీవో వెంకన్ గౌడ్, తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్ గౌడ్ అన్నారు.బుధవారం జయశంకర్ జయంతిని పురస్కరించుకొని ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో ఎంపీడీవో వెంకన్ గౌడ్ ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించగా,తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణంలోని విగ్రహానికి రాష్ట్ర కార్యదర్శి రవీందర్ గౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు.ఏర్పుమళ్ళ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు వెంకటరెడ్డి జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.తెలంగాణ రాష్ట్ర సాధన వల్ల వచ్చే ప్రయోజనాలను గణాంకాలతో సహా వివరించి మూడు పద్ధతుల్లో మనం తెలంగాణ రాష్ట్రం సాధించవచ్చని జయశంకర్ సూచించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి బకారం చంద్రశేఖర్,జిల్లా కోశాధికారి గౌరారం గోపాల్,ఉపాధ్యాయులు బకారం మల్లయ్య,అనిల్ కుమార్, ప్రధానోపాధ్యాయుడు వెంకట్ రెడ్డి,సీనియర్ అసిస్టెంట్ గోపాల కృష్ణ, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కేఎన్ఆర్ కాలనీలో అక్రమ మట్టి తొలగింపు



**జవహర్‌నగర్, ఆగస్టు 6 (జనం సాక్షి):** కేఎన్ఆర్ కాలనీలోని కల్వర్టు వద్ద అక్రమంగా వేసిన మట్టి వల్ల డ్రైనేజీ ప్రవాహం అడ్డుకునే పరిస్థితి ఏర్పడగా, మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి చర్యలు చేపట్టారు. ఈ సంఘటన వెలుగులోకి రావడంతో శానిటేషన్ విభాగం జట్టింగ్ మిషన్, జేసీబీ సహాయంతో మట్టిని పూర్తిగా తొలగించింది. కల్వర్టులో మట్టి వేయడం వల్ల నీటి ప్రవాహం నిలిచిపోయి ప్రజలకు ఇబ్బందులు కలిగాయని అధికారులు తెలిపారు. ఇటువంటి చర్యలు పర్యావరణానికి హానికరమని, ఇకపై ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే మున్సిపల్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ సందీప్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. కాలనీలో నీటి పారుదల, శుభ్రత కొనసాగేందుకు ప్రజలు సహకరించాలని అధికారులు కోరారు.

# యువకుడుపై దాడి..

- పోలీసుల అదుపులో ఎనిమిది మంది యువకులు
- నలుగురు నిందితులను ప్రాథమికంగా గుర్తింపు
- విచారణ జరుగుతున్న బషీరాబాద్ పోలీసులు

వికారాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 6 (జనం సాక్షి):తాండూర్ లోని సాయిపూర్ కాలనీకి చెందిన సయ్యద్ ఫజల్, (25) అనే వ్యక్తి మంగళవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసినట్లు బషీరాబాద్ పోలీసులు తెలియజేశారు . ఈ దాడిలో ఆయనకు తీవ్ర గాయాలైనట్లు వివరించారు. రాత్రి సమయంలో అతను బైక్ స్పెండర్ ప్లస్ మీద బషీరాబాద్ నుంచి తాండూర్ కు వెళుతుండగా ఈ ఘటన జరిగిందని అన్నారు, హెచ్.పీ గ్యాస్ గోడౌన్ – బషీరాబాద్ వద్ద కొంతమంది వ్యక్తులు సయ్యద్ ఫజల్ ను అడ్డగించి కత్తులు,రాడ్లతో అతడిపై దాడి చేసినారు. వెంటనే సయ్యద్ పజిల్ అక్కడి నుంచి బషీరాబాద్ లోని తన బంధువు అయిన సయ్యద్ అంజద్ ఇంటికి రాగా, వాళ్లు సయ్యద్ పజిల్ ను అంబులెన్స్ ద్వారా తాండూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినారు.అట్టి దాడిలో అతడికి ఎడమ వైపు ముఖము మీద, నుదిటి మీద, కుడి చేతి వేళ్ళ భాగంలో ఇతర భాగాలలో రక్త గాయాలు అయ్యాయి. నాలుక భాగంలో కూడా రక్త గాయాలు కావడంతో అతడు మాట్లాడలేకపోతున్నాడు. అతని కుటుంబ సభ్యులు తాండూరు గ్రామానికి చెందిన 8 మంది



అనుమానాస్పద వ్యక్తులు పేర్లు అతడికి చెప్పగా అందులో సయ్యద్ ఫజల్ నలుగురిని గుర్తించినాడు, వాళ్ల పేర్లు వినోద్, మురళి, చిన్న మురళి,ఇర్ఫాన్ వీరందరూ కూడా తాండూర్ కి చెందినవారు.
ఇట్టి విషయమై అన్న సయ్యద్ అంజద్ ఇచ్చినటువంటి ఫిర్యాదు మేరకు బషీరాబాద్ సబ్ ఇన్స్పెక్టర్ ఎం.డి నూమాన్ హాలీ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగింది.

## కత్తులతో బెదిరింపులు!

**బాధితులకు చీకట్లో రెవెన్యూ సిబ్బంది అల్టిమేటం**
**పోలీసులు ప్రొటెక్షన్ ఇవ్వలేదంటున్న రెవెన్యూ అధికారులు**
**ప్రభుత్వ స్థలాన్ని కాపాడేందుకు వెళ్లామంటూ స్పష్టీకరణ**

సిటీబ్యూరో/ఉప్పల్, ఆగస్టు 6 : ప్రభుత్వ భూములు ఖాళీ చేయాలం టూ రాత్రి వేళల్లో రెవెన్యూ అధికారులు బాధితులపై మారణాయు ధాలతో బెదిరిస్తున్నారు.. ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వాళ్లను ఖాళీ చేయించాలంటే పగటి వేళల్లో పోలీసు బందోబస్తుతో వెళ్లాల్సిన అధికారులు.. చీకటివేళల్లో వెళ్లాల్సిన అవసరమేంటీ.. అంటూ స్థానిక ప్రజలు వాపోతున్నారు. కత్తులు, లారీలతో బెదిరిస్తూ తమ గుడిసెలను ధ్వంసం చేసేందుకు ఉప్పల్ రెవెన్యూ అధికారులు ప్రయత్నిస్తున్నారని ఓ బాధితుడు ముఖ్యమంత్రి, కలెక్టర్, పోలీసు కమిషనర్‌కు లేఖలు పంపించాడు. ప్రజాపాలనలో చీకటి వేళల్లో తెల్లవారుజామున 3 గంటల సమయంలో అధికారులు బాధితులను బలవంతంగా ఖాళీ చేయించడం ఏంటీ.. ? మహిళా అధికారులు పోలీసు ప్రొటెక్షన్ లేకుండా వెళ్లడం ఏంటీ? మహిళా అధికారులే కత్తులు చూపించడం ఏంటీ? అనే విషయం ఇప్పుడు సామాన్య ప్రజలకు చర్చనీయాంశంగా మారింది.
సాధారణంగా ప్రభుత్వ స్థలాలను ప్రైవేట్ వ్యక్తులు కబ్జా చేశారంటే వారిని అక్కడి నుంచి ఖాళీ చేయించేందుకు నోటీసులు ఇవ్వడం, పోలీసుల ప్రొటెక్షన్‌తో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఏదో సమయంలో ఖాళీ చేయిస్తారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను దృష్టిలో పెట్టుకొని, ప్రజాగ్రహాన్ని తట్టుకోలేమని ప్రభుత్వ అధికారులను చీకట్లో పనిచేయిస్తున్నారా? అంటూ ప్రభుత్వంపై ప్రజలు విరుచుకుపడుతున్నారు. చీకట్లో పోలీస్ ప్రొటెక్షన్ లేకుండా మహిళా అధికారులు విధులు నిర్వహించడంతో కబ్జాదారుయుల్ల నుంచి ప్రమాదం పొంచి ఉంటే దానికి ఎవరు బాధ్యులు వహిస్తారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**ఉప్పల్ రెవెన్యూ పరిధిలో..**
ఉప్పల్ రెవెన్యూ పరిధిలోని ఫతుల్లాగూడలోని సర్వేనంబర్ 58లో అర్బన్ హాట్స్ స్లమ్ డెవలర్స్ డెవలప్‌మెంట్ అసోసియేషన్‌లో పలువురు పేదలకు ప్రభుత్వం పట్టాలిచ్చింది. అందులో మిగిలి ఉన్న ప్రభుత్వ భూమిని అసోసియేషన్‌కు చెందిన నాయకులు, మరికొందరు స్థానిక నాయకులు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తు న్నారని, ఆ స్థలం ప్రజాప్రయోజనాల కోసం ఉపయోగించాలంటూ స్థానిక ప్రజలు, మరో సొసైటీ సభ్యులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై ఉప్పల్ మండల కార్యాలయం అధికారులు స్పందించారు. ప్రభుత్వ స్థలం కబ్జాకు గురయ్యిందని, దానిని వెంటనే ఖాళీ చేయించాలని అందుకు తగిన బందోబస్తును 28న ఇవ్వాలంటూ ఉప్పల్ రెవెన్యూ అధికారులు గత నెల 26న నాగోల్ పోలీసులకు లేఖ రాశారు. అయితే పోలీసులు తాము ప్రొటెక్షన్ ఇవ్వలేమని రెవెన్యూ అధికారులకు చెప్పారు. దీంతో రెవెన్యూ అధికారులే స్వయంగా వేళపాలా లేకుండా 28వ తేదీ తెల్లవారుజామున రంగంలోకి దిగారు.
పోలీసులు ప్రొటెక్షన్ ఇవ్వలేదంటే ఆ విషయాన్ని ఉన్నతాధికారులకు చెప్పి తగిన బందోబస్తు చర్యలతో రెవెన్యూ అధికారులు ముందుకు వెళ్లాలి. కాని గత నెల 28వ తేదీన తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో ఉప్పల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అశ్విని, సిబ్బంది నాగమణి, మరో రిటైర్డు ఉద్యోగి తదితరులతో కలిసి ఘటనా స్థలికి వెళ్లారు. అక్కడ కబ్జాచేసిన వాళ్లను హెచ్చరిస్తూ వెంటనే ఖాళీ చేయాలంటూ తమ చేతిలో ఉన్న కత్తిని చూపిస్తూ ఓ అధికారి బెదిరించారు.
ఈ వీడియో బయటకు వచ్చింది. మహిళా అధికారి కత్తి పట్టుకొని మాట్లాడుతున్న దృశ్యాలు ఉన్నాయి. మరణాయుధాలతో బెదిరించడం ఎంత వరకు సమంజసం, అధికారులు ఆ సమయంలో ఎందుకు వచ్చారు, పోలీస్ ప్రొటెక్షన్ లేకుండా ఎలా వెళ్లారు? అనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. దీనిపై కబ్జా ఆరోపణలు ఎదుర్కొంటున్న బాధితుడు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వెళ్తే ఫిర్యాదు తీసుకోలేదని, ఈ విషయాన్ని కలెక్టర్, ముఖ్యమంత్రి, రాచకొండ కమిషనర్‌కు ఫిర్యాదు చేశానంటూ బాధితుడు తెలిపారు.

**కబ్జా స్థలం కాపాడేందుకే..**
ఈ విషయంపై ఉప్పల్ రెవెన్యూ అధికారులను సంప్రదించింది. తాము పోలీస్ ప్రొటెక్షన్ కోరామని, పోలీసులు బందోబస్తు ఇవ్వలేదని తెలిపారు. దీంతో తాము ఉదయం 4.30 గంటల ప్రాంతంలో కబ్జా స్థలాన్ని కాపాడేందుకు వెళ్లామని చెబుతున్నారు. అక్కడ టెంట్ వేయడంతో తాడు కట్‌చేసేందుకు అక్కడున్న కత్తిని తీసుకున్నామని తాము ఎవరిని బెదిరించలేదని పేర్కొంటున్నారు. ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలనే ఉద్దేశ్యంతో విధి నిర్వాహణలో భాగంగా అక్కడకు వెళ్లామంటూ అధికారులు పేర్కొన్నారు.

### జిల్లా పరిషత్ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తా
### డిఈవో సుశీందర్ రావు

**రాజేంద్రనగర్, ఆగస్టు6(జనం సాక్షి) :**
మణికొండ మున్సిపాలిటీ జిల్లా పరిషత్ పాఠశాల అభివృద్ధికి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ తో చర్చించి అభివృద్ధి పరుస్తానని జిల్లా విద్యాధికారి సుశీందర్ రావు పేర్కొన్నారు. బుధవారం పీఎంసి నిధులతో నూతన లైబ్రరీ, కంప్యూటర్, సైన్స్ ల్యాబ్ లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అత్యధిక విద్యార్థులు విద్యను విద్యార్థులకు క్రీడ మైదానం కోసం స్థానిక నాయకులు సహకారం అందించాలని కోరారు. పాఠశాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తున్న వారిని అభినందించారు. అనంతరం మధ్యాహ్నం భోజనంలో విద్యార్థులకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల



ప్రధానోపాధ్యాయులు నిరంజన్, మాజీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ యాలాల నరేష్, బుద్దోలు శ్రీరాములు, నార్సింగ్ ఏఎంసి డైరెక్టర్ లక్ష్మీ శ్రీ, , ఏర్పుల కుమార్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ నగర్‌లో సజావుగా దుకాణాల వేలంపాట

**మిగిలిన దుకాణాలకు త్వరలో వేలం పాట: కమిషనర్**



**జవహర్ నగర్ ఆగస్టు 6 (జనంసాక్షి) :** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని వికలాంగుల కాలనీలో ఉన్నటువంటి టు బిహెచ్ కె దగ్గర గల దుకాణాలకు బుధవారం రోజు వేలం పాట నిర్వహించారు. మొత్తం 40 దుకాణాలకు గాను, 34 మంది వేలం పాటలో పాల్గొన్నారు. ఈ వేలంలో 24 దుకాణాలను వ్యాపారులు దక్కించుకున్నారు. మొత్తం 40 దుకాణాలలో, 24 దుకాణాలు విజయవంతంగా వేలం వేయబడ్డాయి. మిగిలిన 16 దుకాణాలకు వేలం పాటను త్వరలో మళ్ళీ నిర్వహించనున్నట్టు మున్సిపల్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ ఎన్. వసంత, మేనేజర్ నగేష్ బాబు, ఆర్.ఓ. వెంకటేశం, జూనియర్ అసిస్టెంట్ క్రిష్ణా రెడ్డి పాల్గొన్నారు.ఈ వేలం పాట ద్వారా స్థానిక వ్యాపారులకు మంచి అవకాశం లభించిందని, త్వరలో మిగిలిన దుకాణాలకు కూడా వేలం పూర్తి చేసి అందరికీ అందుబాటులోకి తీసుకొస్తామని మున్సిపల్ కమిషనర్ తెలియజేశారు.

## జనహృదయ యువనేత భరత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

**ఆర్బిఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి.**



**తాండూరు అగస్టు 6(జనంసాక్షి) :** జనహృదయ యువనేత భరత్ రెడ్డి కి ఆర్బిఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలుతెలిపారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ యువనేత వాల్మీకి నగర్ 23 వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భరత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆర్బిఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలకు హాజరై జనహృదయ యువనేత భరత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా కేక్ కట్ చేయించి తినిపించారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు.ఈ వేడుకలలో యువనాయకులు ,తోటి మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## జవహర్‌నగర్ మునిసిపల్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



జవహర్‌నగర్, ఆగస్ట్ 6: (జనంసాక్షి )జవహర్‌నగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడినాయి. ఈ కార్యక్రమం మునిసిపల్ కమిషనర్ ఎన్. వసంత ఆధ్వర్యంలో జరిగింది.కార్యక్రమంలో మునిసిపల్ డిప్యూటీ ఇంజినీర్ మాధవ చారి, మునిసిపల్ మేనేజర్ నాగేష్ బాబు, ఆర్.ఓ వెంకటేశం, జూనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అకౌంటెంట్లు, వార్డు అధికారులు, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ గారి సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటూ పలువురు అధికారులు ఆయన జీవితం, ఆశయాలపై ప్రసంగించారు. జయంతి వేడుకలు సాదాసీదాగా కొనసాగినవిగా అధికారులు తెలిపారు.

# ఈ.ఎస్.సీ.ఐను యూనివర్సిటీగా ప్రకటించాలి

- తీర్మానించిన ఎస్.కీ గవర్నింగ్ కౌన్సిల్

**ఖైరతాబాద్, ఆగష్టు 06 (జనంసాక్షి) :** గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా (ఈ.ఎస్.సీ.ఐ)ను స్వయం ప్రతిపత్తిగల విశ్వ విద్యాలయంగా ప్రకటిం చాలని, ఇందుకు అయిదుగురు సభ్యులతో కూడిన కమిటీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి మరొక సారి విజ్ఞప్తి చేయాలని ఆస్కీలో జరిగిన ఈ.ఎస్.సీ.ఐ గవర్నింగ్ సమా వేశంలో తీర్మానించారు. సీనియర్ ఇంజనీర్ ఎం.శ్యామ్ ప్రసాద్ రెడ్డి అధ్యక్ష తన జరిగిన ఈ సమావేశంలో సభ్యులు మాట్లాడు తూ కలకత్తా హెడ్ క్వార్టర్‌గా ఈ.ఎస్.సీ.ఐ ఆధ్వర్య ంలో గత నాలుగు దశాబ్దాలుగా హైదరాబాద్ ఇప్ప టికే దేశ విదేశా ల్లోని వేలాది మంది ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ అభ్య ర్థులకు ఎన్విరాన్ మెంట్ మేనేజిమెంట్, క్లయి మేట్ ఛేంజ్, పవర్ అండ్ ఎనర్జీ, వాటర్ రిసోర్సెస్ డెవలప్మెంట్, మైనింగ్, మేనేజిమెంట్ టెక్నాలజీ, క్వాలిటీ అండ్ ప్రొడక్షన్, ఐటీ తదితర వాటిల్లో శిక్షణ ఇస్తున్నందున భవిష్య త్తులో విశ్వ విద్యాల యంగా ఉంటే, కాలేజ్ స్థాయి పెరగటంతో పాటుగా ప్రస్తుత సీజన్‌కు అనుగుణం గా వుండే ఎమర్జింగ్ టెక్నాలజీస్‌కు సంబంధించిన కొత్త కోర్సులు ప్రవే శపెట్టే అవకాశం ఉంటుంద న్నారు. గవర్నింగ్ సమా వేశంలో వైస్ ఛైర్మెన్ ఎం. నాగరాజు, చెన్నయ్ వెల్లూర్ టెక్నాలజీ విశ్వ విద్యాల యం వైస్ ఛాన్సలర్ డాక్టర్ రజత్ గుప్తా, ఓయూ వైస్ ఛాన్సలర్ కుమా ర్ మొలుగరం, జెఎన్ టియు వైస్ ఛాన్సలర్ టి.కి షన్ కుమార్ రెడ్డి ఆస్.కి మాజీ డీన్ డా.సుదర్శనం, డిఆర్ డిఓ డైరెక్టర్ జనరల్ వి. రాజబాబు, రాయపూర్ నేషనల్ ఇనిస్టిట్యూట్ అఫ్



టెక్నాలజీ డైరెక్టర్ డాక్టర్ రమణారావు, తెలంగాణ స్టేట్ ఎడ్యుకేషన్, విమెన్ అండ్ ఇన్ ఫ్రా స్ట్రక్చర్ ఎండీ ఐ.గణపతి రెడ్డి, ఇనిస్టిట్యూట్ అఫ్ ఇంజనీర్స్ దుర్గాపూర్ మాజీ ఛైర్మెన్ సఫికుల్ ఇస్లామ్, రాంకీ ఇన్ ఫ్రా స్ట్రక్చర్ డైరెక్టర్ డా.పిజి. శాస్త్రి, తెలంగాణ కౌన్సిల్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ ప్రొ.శ్రీరామ్ వెంకటేష్, డా.సీరం సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఉప్పల్ డివిజన్ సమగ్రాభివృద్ధికి కృషి

- సత్యనగర్ కాలనీలో రూ.1కోటి 50 లక్షలతో పనుల పరిశీలన

**ఉప్పల్ ఆగస్టు 06 (జనంసాక్షి):** ఉప్పల్ డివిజన్ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్న ట్టుగా కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవం త్‌రెడ్డి సహకారంతో డివిజన్ అభివృద్ధికి కావాల్సిన నిధులను తెస్తూ పనులను చేపడుతున్నట్టుగా చెప్పారు.సత్యానగర్ కాలనీలో ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.కోటి 50లక్షల నిధులను మంజూరు చేయించి పనులను చేపట్టామన్నారు. ఉప్పల్ డివిజన్ లోని సత్యానగర్ కాలనీలో నిర్మాణం చేస్తున్న సీసీ రోడ్డుతో పాటు ఇతర అభివృద్ధి పనులను కాలనీ వాసులతో కలిసి ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజితపరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ పరమేశ్వర్ రెడ్డి పర్యవేక్షించారు. డివిజన్‌లో అండ ర్‌గ్రౌండ్ డ్రైనేజీ సమస్య పరిష్కారానికి రూ.8 కోట్లతో సూపర్ సక్కర్ అనే యంత్రంతో పూడికతీత పనులను చేపట్టామని ఈ సందర్భంగా రజితాపర మేశ్వర్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలోనే తొలిసారిగా ఈ తరహా పనులను ఉప్పల్ డివిజన్‌లోనే చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో సత్యనగర్ కాలనీ అధ్యక్షులు కాటేపల్లి విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు కుశంగళ సతీష్



ముదిరాజ్, జనరల్ సెక్రటరీ పోగుల సంజీవ్ రెడ్డి, ట్రెజరర్ శివ కుమార్, కుశం గళ వెంకటేష్ ముదిరాజ్, కృష్ణ మోహన్, చంద్ర శేఖర్, శివ రామ్, బీరప్ప, భాను, రాజు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఈగ అంజన్న, లింగంపల్లి రామ కృష్ణ, తుమ్మల దేవి రెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి,అలుగుల అనీల్ కుమార్, జనగాం రామకృష్ణ,భాస్కర్ రెడ్డి, వెంకట్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

- మోరంగపల్లి గ్రామంలో జోరుగా సాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు
- మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పులి గారి బాబు,



**మోమిన్ పేట ఆగస్టు 6 (జనంసాక్షి):** అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వస్తాయని మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పులిగారి బాబు అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ, మోరంగ పల్లి గ్రామానికి మొత్తం 39 ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని, 2 2ఇండ్లకు ప్రొసిడింగ్ అందజేశామని కొన్ని ఇండ్లు బేస్మెంట్ లెవెల్ వరకు వచ్చేయని అన్నారు. కొన్ని ఇండ్లకు లెంత్ బీమ్ వరకు వచ్చాయని, కొన్ని ఇండ్లకు ముగ్గులు వేశారని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్నామని అన్నార ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి పూర్తి సహకారం అందిస్తున్నారని అన్నారు. ఇండ్ల నిర్మాణాలు బేస్మిట్ లెవెల్ వరకు వచ్చాయని అన్నారు. ప్రజా పాలనలో ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడంతో పాటు, ప్రజా సంక్షేమం కోసం ఆలోచించే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని కొనియాడారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వికారాబాద్ ఎమ్మెల్యే, శాసనస భాపతి గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో వికారాబాద్ నియోజకవర్గ మరింత అభివృద్ధి చెందుతుందని కొనియాడారు. స్పీకర్ సహకారంతో మండలంలోని అన్ని గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుంటామని అన్నారు.

## ఓయూ టిజిసీపి జెట్

**ఓయూ ఆగస్టు 06 (జనంసాక్షి):** ఓయూ తెలంగాణ రాష్ట్రలోని వివిధ విశ్వవిద్యాలయాల్లో ప్రవేశాల కోసం 44 సబ్జెక్టులకు రాష్ట్ర మోస్ట్ గ్రాడ్యుయేట్ ఇంట్రెస్ట్ పరీక్షలు కొనసాగు తున్నాయి. ప్రతిరోజు మూడు స్టేషన్లో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నారు. మొత్తం 3198 మంది అభ్యర్థులకు గాను 2727 (85.27) మంది హాజరైనట్లు ఉస్మానియా యూనివర్సిటీ సర్కులర్ విడుదల చేసింది.



## సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు

### అయోధ్య మరణం పార్టీకి తీరని నష్టం

- సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య



**రాజేంద్రనగర్,ఆగస్టు6 (జనంసాక్షి):** సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యు డు ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ అయోధ్య రాత్రి రోడ్డు ప్రమాదంలో మరణించడం విప్లవ ఉద్యమానికి తీవ్రమైన నష్టమని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. బుధవారం శంషాబాద్ మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ చిన్ననాటి నుండే విప్లవ ఉద్య మానికి ఆకర్షితులై విద్యార్థి ఉద్యమం నుండి తన రాజకీయ జీవితం ప్రారంభం చేసి అనేక పోరాటాలలో పాల్గొని జైలుకు వెళ్లిన సందర్భా లు కూడా ఉన్నాయని ఒక మంచి నిబద్ధత కలిగిన నాయకుడిని విప్లవ పార్టీ కోల్పోవడం బాధాకరమని ఆయన ఆవేదన చెందారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు పుస్తకాల నర్సింగ్ రావు, రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, ఓరుగ ంటి యాదయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏం. ప్రభు, లింగం, బుద్ధు ల జంగయ్య టి.రామకృష్ణ పల్నాటి యాదయ్య బాతరాజు, నరసిం హ, ఆర్. యాదగిరి, కె. నరసింహారెడ్డి, రియాజ్ మండల కార్యదర్శి నర్రగిరి , కందుకూరు మండల కార్యదర్శి జిల్లా సమితి స భ్యులు స్వామి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి. క్రాంతి నాయకులు వినోద్, పాల్గొన్నారు.

## 9న యూజెనిక్స్ ఫిల్మ్‌ఫేర్ గ్లామర్ ఆండ్ స్టైల్ అవార్డ్స్ సౌత్-25

**ఖైరతాబాద్, ఆగస్ట్ 06 (జనంసాక్షి) :** సినిమా ఫ్యాషన్ ప్రపంచాలను ఒకచోట చేర్చి, వినోద పరిశ్రమలో శైలి ప్రభావాన్ని నిర్వచించే లక్ష్యంతో ఫిల్మ్‌ఫేర్, యూజెనిక్స్ ఆధ్వర్యంలో ఆగస్టు 9న ఫిల్మ్‌ఫేర్ గ్లామర్ ఆండ్ స్టైల్ అవార్డ్స్ సౌత్-2025ను నిర్వహించనున్నట్లు జేఈఎన్ఎల్, బీసీసీ ఎల్ టీవీ, డిజిటల్ నెట్వర్క్ డైరెక్టర్ రోహిత్ గోపాకుమా ర్ తెలిపారు. మంగళవారం ఫిలిం ఫేర్ హెడ్ జితేష్ పిళ్ళై, యూజెనిక్స్ హెయిర్ సైన్సె స్ చైర్మన్, వ్యవ స్థాపకుడు డాక్టర్ ప్రదీప్ సేతిలతో కలసి ఆయన మాట్లా డుతూ బంజారాహిల్స్ హెూటల్ రెసిడెన్స్ పార్క్ హయత్‌లో జరగనుం దన్నారు. ముంబైలో పలుమార్లు విజయవంతంగా నిర్వహించా మని తెలిపారు. ఇటీవల కాలంలో నిర్వహించిన ఫిలిం ఫేర్ పశ్చిమ బెంగాల్ లో విజయవంతమైన తరువాత, ఫిల్మ్‌ఫేర్ యూజెనిక్స్ ఫిల్మ్ ఫేర్ గ్లామర్ ఆండ్ స్టైల్ అవార్డ్స్ సౌత్ 2025 ను హైదరాబాదులో చేస్తున్నామన్నారు.

## లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ తుర్కయంజాల్ బ్రాంచ్‌లో పేరెంట్స్ ఓరియంటేషన్ ప్రోగ్రాం




**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 6 (జనంసాక్షి):** లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్ తుర్కయంజాల్ బ్రాంచ్‌లో పేరెంట్స్ ఓరియంటేషన్ ప్రోగ్రాం బుధవారం ఎంతో వైభవంగా సాగింది. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులకు విద్యాసం స్థల విధానాలు అకాడమీ ప్రణాళికలు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి చేప డుతున్న కార్యక్రమాలపై అవగాహన కల్పించారు.ఈ సంవత్సరం పరిచ యం చేసిన క్రిసాలిస్ స్టూడియోస్ ప్రత్యేకతల గురించి తెలియ జేశారు. టెస్ట్ బుక్స్ వర్సెస్ స్టూడియో విషయానికి వస్తే క్రిసాలిస్ స్టూడి యోలు చాలా ముందున్నాయి. సాధారణ పాఠ్యపుస్తకాలు ఎటు వంటి కార్యకలా పాలు లేకుండా పాఠాల ముక్కలతో నిండి ఉన్నాయి. క్రిసాలిను స్టూడి యోల విషయాలు అలా కాదు వీటిలో కార్యకలాపాల ద్వారా విద్యా ర్థులు తమ నేర్చుకున్న వాటిని అర్ధం చేసుకొని గుర్తు పెట్టుకుంటారు. ప్రశ్నలు భావనలను పూర్తిగా అర్థం చేసుకునేలా చేస్తుం దని, ముఖ్యంగా ఈ క్రీసాలీసు స్టూడియోలో ఏదైనా ప్రామాణిక పరీక్షకు ఆధారమైన జ్ఞా నం, అవగాహన, అనువర్తనం నైపుణ్యాన్ని జాగ్రత్తగా చూసుకుంటుం దని క్రిసాలిస్ ప్రత్యేకత గురించి చాణిక్య చక్కగా వివరించారు. ఈ కార్య క్రమంలో బార్డ్స్ గ్రూప్ అఫ్ చైర్మెన్ సిద్ధాల బీరప్పలార్డ్స్ గ్రూప్ ఆఫ్ వైస్ చైర్మన్ బెర్షు శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్ వెంగల్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాకారంలో జయశంకర్ సార్ ఎనలేని కృషి

- రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఈ.సి.ఎచ్ విద్యాసాగర్



**రాజేంద్రనగర్,ఆగస్టు6 (జనంసాక్షి):** ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతిని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవి ద్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. విశ్వవిద్యాలయం పరి పాలన భవనంలో జరిగిన కార్యక్రమంలో జయశంకర్ సార్ చిత్ర పటానికి రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఈ.సి.ఎచ్ విద్యాసాగర్ పూలు అర్పించి, ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. తెలంగాణ ఉద్యమం విజయవంతమై ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాకారం కావడానికి జయశంకర్ సార్ కార ణమని విద్యాసాగర్ అభిప్రాయపడ్డారు. అటువంటి నిస్వార్ధ, నిజాయితీ పరుడైన జయశంకర్ సార్ పేరుని వ్యవసాయ విశ్వవిద్యాలయానికి పెట్టడం మనందరికీ గర్వకారణమని అన్నారు. జయశంకర్ సార్ ఆశ యాలని కొనసాగించడానికి అందరూ కృషి చేయాలని రిజిస్ట్రార్ పిలుపు నిచ్చారు. జయశంకర్ సార్ ప్రత్యేక తెలంగాణ కోసం ఎనలేని కృషిని విస్తరణ సంచాలకులు డాక్టర్ ఎం. యాకాద్రి, సీడ్ రీసెర్చ్ అండ్ టెక్నా లజీ సెంటర్ డైరెక్టర్ విశ్వవిద్యాలయం బిసి సెల్ అధికారి ఇన్చార్జ్ డాక్టర్ సిఎచ్. దామోదర రాజులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, బోధన, బోధనేతర, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ సిబ్బంది పాల్గొని జయశంకర్ సార్‌కి ఘనంగా నివాళులు అర్పించారు. జయశంకర్ సార్ అమర్ రహే అని నినాదాలు చేశారు.

## నిమ్స్‌లో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు


- పాల్గొన్న నిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ నగరి బీరప్ప



**ఖైరతాబాద్, ఆగస్ట్ 06 (జనంసాక్షి) :** నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయం తి లెర్నింగ్ సెంట ర్‌లో మంగళవారం ఘనంగా ని ర్వహిం చారు. నిమ్స్ డైరెక్టర్ నగరి బీరప్ప, సూపరిం టెండెంట్ నిమ్మ సత్యనారాయ ణతో కలసి జయశంకర్ చిత్ర పటానికి పుష్పాం జలి ఘటించారు. అనంతరం వారు మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రో. జయశంకర్‌సార్ ఆశించినట్లు స్వయం పాలనలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెంది ముఖ్యంగా వైద్య రంగంలో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలి చిందన్నారు. ఈ సందర్భం గా నిమ్స్ సూపరింటెం డెంట్ ప్రో.నిమ్మ సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ రిజిస్ట్రార్ శాంతివీర్, మీడియా రిలేషన్స్ ఆఫీసర్ సత్య గౌడ్, కేజియా, శ్రీనివాస్ రావు, భరత్ భూష ణ్, గార్లు ప్రొఫెసర్ జయశంకర్ సేవలను స్మరించు కున్నారు. ఈ కార్యక్రమంలో ప్రో.గంగాధర్, రాధికా, శైలజ ప్రిన్సిపాల్ నర్సింగ్ కాలేజ్, దయాకర్, శైలజ జ్యోతి, జలజా, ఆసుపత్రి సిబ్బంది, అధ్యాపక బృందం పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వీర ఆంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న

### ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 6 (జనంసాక్షి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీ ఈస్ట్‌లో గల శ్రీ సంకట విమోచన వీరాంజనేయ స్వామి ఆలయ తృతీయ వార్షికోత్సవానికి ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దైవారాధన వలన మానసిక ప్రశాంతతతో పాటు క్రమశిక్షణ అలబడుతుందన్నారు. వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి చక్రవర్తి, కోశాధికారి వెంకట్ రెడ్డి, సీనియర్ సిటిజెన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సమ్మయ్య, శంకర్, రామచందర్, రాజకుమార్, ఓబయ్య, గంగాధర్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కుంట సిద్ధిరాములు, నరేందర్ రెడ్డి, సంపత్ గౌడ్, ఎల్లా గౌడ్, శంకర్, బాల మల్లేష్, కాలే నాగేష్, బలరాం, నార్ల కంటి కుమార్, శ్రీకాంత్, ఉమాపతి, వేణుగోపాల్, సతీష్, పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి

### భయపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- ఓటమి భయంతో స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా వేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- బిజెపి పార్టీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బి గాలయ్య



**మోమిన్ పేట ఆగస్టు 6 (జనంసాక్షి):** స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం భయపడుతుందని బిజెపి పార్టీ ఎస్సీ మోర్చా వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు బి గాలయ్య అన్నారు. బుధవారం బిజెపి పార్టీ ఎస్సీ మోర్చా వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు బి గాలయ్య విలేకరులతో మాట్లా డుతూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించలేదని, ఓటమి భయంతో స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించడానికి కాంగ్రెస్ పార్టీ భయపడుతుందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే కాంగ్రెస్ పార్టీ ఓటమి తప్పదని అన్నారు. ఎన్నికల సమ యంలో ఇచ్చిన హామీలు నిర్వహించలేని దీనస్థితిలో రాష్ట్ర ప్రభు త్వం ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చి న 6గ్యారంటీలు,420 హామీలు మర్చిపోయిందని అన్నారు. స్థాని క సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు అడిగే అర్హత లేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు గ్రామాలలో తిరిగి ఓట్లు అడిగే అర్హత లేదని ఆయన అన్నారు.

# మురుగునీరు చెరువుల్లో చేరకుండా చర్యలు తీసుకోవాలి



**రాజేంద్రనగర్,ఆగస్టు6(జనంసాక్షి):** మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని నెక్నంపూర్ పెద్ద చెరువు చుట్టూ జనావాసాల సమస్యలపై బీఆర్ఎస్ అధ్యక్షుడు సీతారాం దూళిపాల బీఆర్ఎస్ నాయకులతో కలిసి పర్యటించారు. హుడా రికార్డుల ప్రకారము 99 ఎకరాల నెక్నంపూర్ ఇబ్రహీం బాగ్ పెద్ద చెరువు ప్రస్తుతం ఆక్రమణలకు గురై మురుగు నీటితో సమస్యల నిలయంగా మారిందన్నారు.గత ప్రభుత్వం 2022లో సర్వే నెంబర్ 32 నుంచి 44 వరకు ఉన్న ప్రభుత్వ ఆధీనంలో ఉన్న శిఖం భూముల్లో 10 ఎకరాలు మురుగునీటి శుద్ధి వ్యవస్థను నిర్మించాలని 22 కోట్లు మంజూరు చేశారని, కానీ అధికారుల లోపంతో కేంద్రాన్ని నిర్మించాల్సిన చోట కాకుండా తరలించి జనావాసాలకు దగ్గరగా నిర్మించడానికి యత్నించినా, ప్రజలు తిరస్కరించారు. మున్సిపాలిటీలో మంజూరైన రూ. 22 కోట్లలో దాదాపు 8 కోట్లు వెచ్చించి అక్కరకు రాని చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ నిర్మాణం, చిన్న చిన్న బ్రిడ్జిలు, కొంతమేర భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ నిర్మించారు. మురుగు నీటితో పాటు పెద్ద చెరువు మొత్తం చెత్తా చెదారం తో నిండిపోయి దోమలకు నిలయంగా మారి డెంగ్యూ మలేరియా కలరా వంటి విష జ్వరాలు వ్యాపిస్తున్నాయి. మూసీ నదిని శుద్ధి చేసి అభివృద్ధి చేసి, ఇబ్రహీం బాగ్ పెద్ద చెరువులో కలుషిత డ్రైనేజ్ నీరు కలవకుండా శుద్ధి చేయడం లేక మురుగునీరు చెరువులో చేరకుండా ప్రత్యేక డ్రైనేజీ వ్యవస్థను ఏర్పర్చి మురికి నీటిని నేరుగా మూసి దగ్గర కలిపే విధంగా చర్యలు చేపట్టిలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కౌన్సిలర్ పద్మారావు, మణికొండ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కుంభగళ్ళ ధనరాజ్, జి. నరేందర్, బి. ఉపేందర్ నాథ్ రెడ్డి, అందే లక్ష్మణ్ రావు, ఎస్. శ్రీకాంత్, సుమన్, షేక్ ఆరిఫ్, పాల్గొన్నారు.

# నజ్దిక్ సింగారంలో ఇంటింటికి బీజేపీ



**యాచారం, ఆగస్టు 6 (జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ జేపీ నడ్డా గారి పిలుపు మేరకు దేశవ్యాప్తంగా కొనసాగుతున్న మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా, యాచారం మండలం నజ్దిక్ సింగారం గ్రామంలో ఇంటింటికి బీజేపీ ప్రతి ఇంటికి బూత్ అధ్యక్షుడు" అనే నినాదంతో బీజేపీ గ్రామ సంపర్క్ కార్యక్రమం నిర్వహించబడింది. 34, 35వ బూత్ అధ్యక్షులు నారోజు మాధవ చారి, వన్నవాడ శివ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు మండల ఎన్నికల ఇంచార్జ్ బోసుపల్లి ప్రతాప్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బోసుపల్లి ప్రతాప్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వానికి మళ్లీ మద్దతు ఎందుకు వస్తోందో ప్రజలకు చెప్పాలని అన్నారు. మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. కూలీల కోసం ఉజ్వల యోజన, రైతుల కోసం పీఎం కిసాన్, మహిళల కోసం సుకన్య సమృద్ధి, నిరుద్యోగ యువత కోసం స్టార్టప్ ఇండియా, స్కిల్ ఇండియా వంటి పథకాలు సమాజంలోని ప్రతి వర్గాన్ని ఆదరిస్తున్నాయి.అదే సమయంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం తిరోగమనంలోకి వెళ్లింది. ఎన్నికల హామీలు నెరవేర్చడంలో విఫలమైంది. మద్యం పాలసీ, విద్యుత్ సరఫరా, ఉద్యోగ భద్రత విషయంలో ప్రభుత్వం పూర్తిగా ప్రజావ్యతిరేకంగా వ్యవహరిస్తోంది." అని మండిపడ్డారు. కార్యక్రమంలో బీజేపీ కార్యకర్తలు గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు జర్పుల విజయ్ నాయక్‌గ , బీజేవైఎం ఇబ్రహీంపట్నం అసెంబ్లీ కన్వీనర్ వన్నవాడ రవీందర్ రెడ్డి , మండల ఎన్నికల కన్వీనర్ యాదగిరి రెడ్డి , బిజెపి నాయకులు తాండ్ర రవీందర్, మధుకర్ రెడ్డి , నాగాని యాదయ్య ,రాయికంటి విజయ్ , శాంతి కుమార్ నాగరాజు , సందీప్ , వంగూరి సాయి, జంగయ్య యాదవ్ , సాయి రెడ్డి , శ్రీను ,ప్రకాష్ , పాల్గొన్నారు

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**చేవెళ్ల, ఆగస్టు 06 (జనంసాక్షి):** తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య ప్రొఫెసర్ జయశం కర్ సార్ జయంతి వేడుకలను చేవెళ్లలో ఘనంగా నిర్వహించారు. చేవెళ్ల మండల విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలకు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, సీపీఐ నాయకులు హాజర య్యారు. జయశంకర్ విగ్రహానికిపూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జయశంకర్ సేవలను గుర్తు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం తెగించి కొట్లాడిన వ్యక్తి తెలంగాణ భావజాలాన్ని రచించిన శక్తి తొలి మలి దశల ఉద్యమాల ప్రత్యక్ష సాక్షి 67 ఏళ్ల తెలం గాణ ప్రజల ఆకాంక్ష దిక్సూచి తెలంగాణ కోసం అలుపెరగని పోరాటం చేసిన మహోన్నత మార్గ దర్శి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో జయశం కర్ పాత్ర మరువలేనిదని, తెలంగాణ సిద్ధాంతకర్తగా, ఉద్యమ స్ఫూర్తి ప్రధాతగా ఆయన తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయారని వివిధ పార్టీల నేతలు కొనియాడారు.

ఈ కార్యక్ర మంలో చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారి శైలజఆగి రెడ్డి, సహకార సంఘం చైర్మన్ దేవర సమత వెంకట్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు అత్తేల్లి అనంతరెడ్డి, క్రిష్ణమోహన్, విశ్వకర్మ సంఘం మండ ల అధ్యక్షుడు అవుసుల శ్రీనివాస చారి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.శంభు లింగాచారి, ప్రధాన కార్య దర్శి వి.శ్రీనివాస చారి, ఉపాధ్యక్షుడు వి.ఆనంద్ చారి, సీనియర్ జర్నలిస్ట్ వడ్ల శ్రీనివాస చారి, విశ్వకర్మ సంఘం సీనియర్ నాయకులు లింగాచారి, మోనాచారి, మాణిక్యచారి, యాదగరిచారి, రామయ్యచారి, విశ్వకర్మ కమిటీ సభ్యులు శేఖర్‌చారి, బబ్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇమ్రాన్ ప్రతాప్‌గార్హి

### జన్మదిన వేడుకలు



**నిజాంపేట్ జులై 6(జనంసాక్షి):** రాజ్యసభ పార్లమెంటు సభ్యుడు, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ మైనారిటీ విభాగం అధ్యక్షులు ఇమ్రాన్ ప్రతాప్‌గర్హి పుట్టినరోజు సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి రాజు ఆధ్వర్యంలో కేక్ కటి శుభాకాంక్షలు తెలియజేసారు .ఈ కార్యక్రమాంలో రాష్ట్ర జాయింట్ కన్వీనర్ టిపిసిసి మైనారిటీ విభాగం సమీర్ ఖాన్, కుత్బుల్లాపూర్ మైనారిటీ కన్వీనర్ కయ్యూమ్, చైర్మన్ జలీల్ ఖాన్, వర్కింగ్ చైర్మన్ విభాగం అమీర్ అలీ, ఎన్ ఎం సి జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, మైనారిటీ అధ్యక్షులు అంజాద్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాల్ రెడ్డి, ప్రవీణ్, మల్లికార్జున్, ఫరీన్ ఖాన్, రాధా పాల్గొన్నారు.

## ఉప్పల్ ముదిరాజ్ స్మశానవాటిక ,
# శాంతినగర్ కమ్యూనిటీ హాల్ రూ.56 లక్షల నిధులు మంజూరు

- **కమ్యూనిటీ హాల్, గ్రేవ్ యార్డ్ నిర్మాణాలకు నిధుల మంజూరు పత్రాలను అందచేసిన రజితాపరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్ ఆగస్టు 06 (జనంసాక్షి):** ఉప్పల్ డివిజన్ ముదిరాజ్ స్మశానవాటిక కు శాంతినగర్ అభివృద్ధికి మరో సారి భారీగా నిధులు మంజూరు చేయించినట్లుగా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.కమ్యూనిటీ హాల్ బ్యాలెన్స్ పనులకు కొరకు రూ.15 లక్షలు, ముదిరాజ్ శ్మశాన వాటిక అభివృద్ధికి రూ.31 లక్షల నిధులు మంజూరు అయినట్టుగా చెప్పారు.ఉప్పల్ ముదిరాజ్ సంఘం సభ్యులకు,శాంతినగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి నిధుల మంజూరుకు సంబంధించిన ప్రొసిడింగ్ పత్రాలను అందజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఉప్పల్ డివిజన్ కు భారీగా నిధులు మంజూరు చేయించినట్టుగా ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులను కేటాయిస్తున్నట్టుగా చెప్పారు.అందులో భాగంగానే ఉప్పల్ శాంతినగర్ కమ్యూనిటీ హాల్ , ముదిరాజ్ శ్మశానవాటిక కు సైతం నిధుల కేటాయింపు జరిగిందన్నారు.



ఇదే తరహాలో ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో అభివృద్ధి పనులను చేపట్టినట్టుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మహంకాళి కృష్ణ, ఈగ అంజయ్య , ఈగ లక్ష్మణ్,రాపాక వెంకటేష్, ఈగ సంతోష్ ,రాపాక నర్సింగ్, ఈగ బాబు, తలారి వెంకటేష్ ,ఈగ రాజేష్ ,మహంకాళి రాజు, తలారి జహంగీర్, తలారి విజయ్, కుక్కల విజయ్ ,తలారి వినయ్ పాల్గొన్నారు.

## ఇమ్యునైజేషన్ పిల్లల ఆరోగ్యానికి నమ్మదగిన మార్గం

**హైదరాబాద్ ఆగస్టు 06 (జనంసాక్షి):** టీకా ద్వారా నివారించగల వ్యాధుల నుండి పిల్లలను రక్షించడానికి భారతదేశం చేస్తున్న ప్రయత్నాల నడుమ, పాఠశాల ప్రవేశ వయస్సులో అంటే 4, 6 సంవత్సరాల మధ్య పిల్లలకు డిఫ్తీరియా, ధనుర్వాతం, కోరింత దగ్గు (డిటిపి), పోలియోకు వ్యతిరేకంగా బూస్టర్ డోస్‌ను సకాలంలో అందించాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. శిశువులుగా వున్నప్పుడు ఇవ్వబడిన ప్రాథమిక టీకాలు ప్రాథమికంగా రక్షణను అందిస్తున్నప్పటికీ, డిఫ్తీరియా, కోరింత దగ్గు, పోలియో వంటి వ్యాధులకు యాంటీబాడీ స్థాయిలు పిల్లలు పాఠశాలకు వెళ్లే వయస్సు వచ్చే సమయానికి గణనీయంగా తగ్గుతాయని పరిశోధనలో తేలింది. జాతీయ ఇమ్యునైజేషన్ షెడ్యూల్ ప్రకారం, 6,10,14 వారాలలో మూడు డిటిపి మోతాదులను, తరువాత 16 నుండి 24 నెలలకు బూస్టర్‌ను భారత ప్రభుత్వం సిఫార్సు చేస్తుంది. అదనంగా, బాల్యంలో రెండు పాక్షిక మోతాదుల పోలియోను సూచించబడింది. అయితే, ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ (ఐఏపి) బలమైన సిఫార్సులు ఉన్నప్పటికీ, 4 నుండి 6 సంవత్సరాల బూస్టర్ డోస్ తరచుగా మిస్ అవుతోంది.



డాక్టర్ అంజుల్ దయాల్, సీనియర్ కన్సల్టెంట్ పీడియాట్రిషియన్, డైరెక్టర్ ఆఫ్ పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్, అంకుర హాస్పిట ల్ వారు మాట్లాడుతూ, “పాఠశాలలోకి అడుగు పెట్టటమంటే సామాజికంగా చురుకైన వాతావరణ ంలోకి ప్రవేశిస్తున్నట్లే . ఈ దశలో, సిఫార్సు చేయబ డిన బూస్టర్‌తో వారి రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడం వల్ల మన సమాజాలలో ఇప్పటికీ వ్యాపిం చే తీవ్రమైన ఇన్ఫెక్షన్ల నుండి వారిని రక్షించడంలో సహాయపడుతుంది. ఇది పాఠశాలల్లో వ్యాధి వ్యాప్తి చెందే ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది” అని అన్నా రు. డాక్టర్ దయాల్ ఇంకా మాట్లాడుతూ , “ఇమ్యు నైజేషన్ ప్రయాణంలో 4 నుండి 6 సంవ త్సరాల వయసులో బూస్టర్ ఒక కీలక మైలురాయి.

సకాలంలో టీకాలు వేయడం అనేది మన పిల్లలను ఆరో గ్యంగా ఉంచగల అత్యంత నమ్మదగిన మార్గాలలో ఒకటి..” అని అన్నారు.

## ఆర్థిక వృద్ధి రేటును ప్రకటించిన టైటాన్ ఇంటెక్ లిమిటెడ్

**ఖైరతాబాద్, ఆగస్ట్ 06 (జనంసాక్షి) :** సాఫ్ట్‌వేర్ అభివృద్ధిలో ప్రపంచ అగ్రగామి ఐన హైదరాబాద్‌కు చెందిన టైటాన్ ఇంటెక్ లిమిటెడ్ గత నెల 31 జరి గిన బోర్డు సమావేశ ఆర్థిక వృద్ధి రేటు ఫలితాలను బుధవారం ప్రకటించింది. టైటాన్ ఇంటెక్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జమీర్ అహమ్మద్ కొట్టాల మాట్లాడుతూ 26 ఆర్థిక సం. మొదటి త్రైమాసి కంలో టైటాన్ ఇంటెక్ 42.6 శాతం పిఎటి వృద్ధిని నమోదు చేసిందని తెలిపారు. రూ.4.5 కోట్ల పరి శోధన, అభివృద్ధి మూల ధనీకరణను ప్రకటించిన ట్లు తెలిపారు. కంపెనీ నికర అమ్మకాలు రూ.4.97 కోట్లుగా నమోదయ్యాయని, ఇది ఆర్థిక సం. 26 ఆర్థిక సం. మొదటి త్రైమాసికంలో రూ.4.82 కోట్లుగా ఉందని తెలిపారు.

## ఘనంగా ఉపాధ్యాయుడు తిరుమల ప్రసాద్ పదవి విరమణ అభినందన సభ



**శామీర్ పేట్ (జనంసాక్షి):** దేవరయాంజాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ముక్తవరం తిరుమల ప్రసాద్ పదవి విరమణ ఆత్మీయ అభినందన సభకు జిల్లా ఆర్టిఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి హాజరై అభినందించారు. బుధవారం తూంకుంట మున్సి పల్ పరిధిలోని దేవరయాంజాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బాలేశ్ అధ్యక్షతన ఉపాధ్యాయులు ముక్తవరం తిరుమల ప్రసాద్ పదవి విరమణ ఆత్మీయ అభినందన సభ ఘనంగా నిర్వహించినారు.ఈ కార్యక్రమానికి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి,రిటైర్డ్ ఉపాద్యాయులు డాక్టర్ రామ రావు, రామాలయం మాజీ ధర్మకర్త పట్నం నర్సింహా రెడ్డి,రిటైర్డ్ ఎంఈఓ వసంత కుమారి,పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,హాజరై జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాద్యాయులు ముక్తవరం తిరుమల ప్రసాద్ ని శాలువలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేసి,వారి 30 సంవత్సరాల ఉపాధ్యాయ వృత్తి సేవలను కొనియాడారు.

## సీసీ రోడ్డు ,డ్రైనేజీ పనులను ప్రారంభించిన
# నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**నిజాంపేట్ ఆగస్టు 6(జనంసాక్షి):** కుత్బుల్లా పూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పరిధిలోని రోడ్డు నం.16 వ డివిజన్ రాజీవ్ గాంధీ నగర్‌లో సీసీ రోడ్డు , డ్రైనేజీ పూర్తిగా పాడువటంతో బస్తి వాసులకు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో బస్తీ వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి మున్సిపల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్డు, డ్రైనేజీ నిర్మా ణానికి మంజూరు చేయించి బుధవారం శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా హనుమంత్ రెడ్డి హాజరై ప్రారంభించారు. అనంతరం బస్తి వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కోలన్ కృష్ణ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, ఎన్ఎంసి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, కొలన్ బాల్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తిరుపతి రెడ్డి, తడకండి సాయిరాజ్, ఎర్రోళ్ల విష్ణు, ఎత్తరి నాని, మొహమ్మద్ షకిల్, బొమ్రాజ్ మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## పట్నం మహేందర్ రెడ్డి వైద్యకలాశాలలో ఈనెల 10 వరకు ఉచిత వైద్య శిబిరం




**చేవెళ్ల, ఆగస్టు 06 (జనంసాక్షి):** ఎముకలు, కీళ్ల వ్యాధులతో బాధపడుతున్న వారి కోసం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని పట్నం మహేందర్ రెడ్డి వైద్య కళాశాలలో ఈనెల 10 వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వైద్యకళాశాల సూపరిండెంట్ డా.రామకృష్ణారెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా నిపుణులైన ఆర్థోపెడిక్ వైద్యులతో రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు సైతం ఉచితంగా పరీక్షలు చేస్తామని వెల్లడించారు. గత ఆరు నెలల కాలంలో 45 మందికి మోకాలు మార్పిడి, తుంటి ఎముక మార్పిడి చికిత్సలు విజయవంతంగా నిర్వహించామన్నారు. ఎముకలు, కీళ్ల నొప్పులతో బాధపడుతున్న వారు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్థోపెడిక్ వైద్యులు డా.సాయి విక్రాంత్, వంశీ తదితరులు ఉన్నారు.

## ఉప్పల్ భగాయత్‌లో కరెంట్ షాక్‌తో యువకుడు మృతి



**ఉప్పల్ ఆగస్టు 06 ( జనంసాక్షి):** ఉప్పల్ భగాయత్‌లో కరెంట్ షాక్‌తో యువకుడు మృతి చెందాడు. పిల్లర్ గుంతలో నీళ్లు రావడంతో నీ ళ్లు తీయడానికి బుధవారం వెళ్ళిన ఆంజనేయులు (40) మోటార్ షాక్‌తో మృతి చెందాడు. మృతుడు ఆంజనేయులుది స్వగ్రామం కర్నూలు జిల్లా. మృతదేహాన్ని పోలీసులు గాంధీకి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఉప్పల్ పోలీసులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## పీర్ల గుట్ట తండాలో తల్లిపాల వారోత్సవాలు



**దోమ ఆగస్ట్ 06(జనంసాక్షి):** దోమ మండలం పీర్లగుట్ట తండాలో తల్లిపాలకు ఉన్న ప్రాధాన్యత గురించి మహిళలకు, గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించారు, అంగన్వాడీ టీచర్ రేణుక. ముర్రుపాలు బిడ్డకు రోగనిరోధక శక్తిని పెంచుతుందని తెలిపారు. తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని, వాళ్లకి అవగాహన కల్పించారు. శిశువు పెరగడానికి తల్లిపాలు ఎంతో ముఖ్యమని స్త్రీలకు తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ రేణుక, ప్రాథమిక పాఠశాల టీచర్ సుధారాణి , గర్భిణీ స్త్రీలు,పాల్గొన్నారు.

## ఎల్ఓసి అందజేత



**కేశంపేట్ , ఆగస్టు 6 (జనంసాక్షి) :** మండల పరిధిలోని లింగంధన గ్రామానికి చెందిన ముత్యాల రాములు అనారోగ్యంతో బాధపడుతున్నాడు. స్థానిక కాంగ్రెస్ నాయకులు విషయాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృష్టికి తీసుకువెళ్లగా స్పందించిన ఎమ్మెల్యే బాధితుడికి మెరు గైన వైద్యాన్ని అందజేసేందుకు రెండు లక్షల 50వేల రూపాయల ఎల్ఓసిని మంజూరు చేయించారు. ఎల్ఓసిని కాంగ్రెస్ నాయకులు ముత్యాల రాములుకు అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపా రు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల జనరల్ సెక్రెటరీ బండెల రాజేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నాగిళ్ల ప్రతాప్, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు నెల్లికంటి బాలయ్య, నాయకులు నాగిళ్ల పురుషోత్తం , మాజీ వార్డు సభ్యులు గొడుగు యాదయ్య పాల్గొన్నారు.

# భారతీయతకు మారుపేరు ఏబీవీపీ

- రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రిషి



**శేరిలింగంపల్లి, ఆగస్టు 06 (జనంసాక్షి) :** జాతీయ భావం, దేశ సంరక్షణకు తోడు సిసలైన భారతీయతను తనలో ఇముడ్చుకున్న యువ విభాగమే అఖిల భారతీయ విద్యార్థి పరిషత్( ఏబీవీపీ) అని ఆ విభాగం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రిషి పేర్కొన్నారు. ఈ మేరకు శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ లో ఏబీవీపీ చందానగర్ విభాగం బుధవారం ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమానికి రిషి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇందులో భాగంగా చందానగర్ పట్టణ ఏబీవీపీ నూతన కార్యవర్గాన్ని ఆయన ప్రకటించారు. చందానగర్ టౌన్ అధ్యక్షుడిగా భూమయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శిగా తరుణ్ లను ప్రకటించారు. నూతన కమిటీ సభ్యులతో కలిసి రిషి మాట్లాడుతూ ప్రస్తుత భారతదేశం పెను ప్రమాదంలో ఉందని, ఓవైపు పాకిస్తాన్ మతోన్మాదం, ఉగ్రవాదం, అంతర్గత దేశ విద్రోహుల విపరీత ధోరణితో దేశ సార్వభౌమత్వానికి ప్రమాదం పొంచి ఉందన్నారు. ప్రపంచమంతా సుఖశాంతులతో విలసిల్లాలని, ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా, గౌరవంగా జీవించాలని భావించేదే భారతీయత అని, అలాంటి మహోన్నతమైన భావజా లాన్ని నేడు కొన్ని సెక్యులర్ కుహనా శక్తులు హిందు త్వం, అగ్రవర్ణ వ్యవస్థ అని లేనిపోని కట్టుకథలు అల్లుతూ హైందవ సనాతన ధర్మంపై, భారతదేశ ఔన్నత్యం పై బురదను చల్లుతున్నారని, ఈ విషయాన్ని ప్రతి భారతీయుడు గమనించి దేశ విద్రోహుల కుట్ర లను పటాపంచలు చేయాల్సిన సమయం ఆసన్నమై ందని, ఇందుకోసం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) అవిశ్రాంతంగా పోరాడాల్సిన ఆవశ్యకత ఎత్తి చూపారు. ఈ కార్యక్రమంలో చందానగర్ పట్టణ ఏబీవీపీ నాయకులు, యువకులు పాల్గొన్నారు.

# డిజిటల్ టెక్నాలజీలో దేశ నిర్మాణానికి టాలెంట్ ప్రోగ్రాం

- విద్యా వ్యవస్థతో పెగా అనుబంధం మరింత బలోపేతం

**హైదరాబాద్ ఆగస్టు 06 (జనంసాక్షి):** ఇంజనీరింగ్ విద్యలో డిజిటల్ నైపుణ్యాన్ని నేరుగా అందించడం లక్ష్యంగా పెగాసిస్టమ్స్, కోల్‌కతాలోని యూనివర్సిటీ ఆఫ్ ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్ (యూఈఎం)తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ద్వారా నాలుగేళ్ల అకడమిక్ ప్రోగ్రామ్ ప్రారంభించాయి. ఇది భారతదేశంలో అంతర్జాతీయంగా డిమాండ్ ఉన్న పెగా సర్టిఫైడ్ ప్రొఫెషనల్స్ తయారీకి పెగా తీసుకున్న సంకల్పాన్ని బలోపేతం చేస్తుంది. 'గ్రాడ్యుయేషన్ విత్ డిజిటల్ స్కిల్స్' ప్రోగ్రామ్‌లో భాగంగా యూఈఎం విద్యార్థులకు పెగా సిస్టమ్స్ ఆధునిక ఎంటర్‌ప్రైజ్ ఏఐ, వర్క్‌ఫ్లో ఆటోమేషన్ టెక్నాలజీలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. వీరు పీసీఎస్‌ఏ (పెగా సర్టిఫైడ్ సిస్టమ్ ఆర్కిటెక్ట్), పీసీఎస్ఎస్‌ఏ (సీనియర్ సిస్టమ్ ఆర్కిటెక్ట్) వంటి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన సర్టిఫికేషన్లు పొందుతారు. పెగా సర్టిఫైడ్ ప్రొఫెషనల్స్‌కు ప్రపంచవ్యాప్తంగా అధిక డిమాండ్ ఉంది. ఈ నేపథ్యంలో ఈ సర్టిఫికేషన్లు విద్యార్థుల ఉద్యోగావకాశాలను మెరుగుపరచడంలో కీలకపాత్ర పోషించనున్నాయి. ఈ ప్రోగ్రామ్‌లో ప్రతి సంవత్సరం 100 నుంచి 120 మంది విద్యార్థులను చేర్చుకుంటారు. నాలుగేళ్ల పాటు 16 క్రెడిట్‌లతో కూడిన



సమగ్ర కోర్సును అందించనున్నారు. ఇందులో పరిశ్రమలో నేర్చుకునే ఇంటర్న్‌షిప్లు, ప్రాక్టికల్ కాప్స్టోన్ ప్రాజెక్టులు, పరిశ్రమ నిపుణుల మెంటరింగ్, పెగా నిర్వహించే ట్రెయిన్-ది-ట్రైనర్ (టీటీటీ) ద్వారా అధ్యాపకుల నైపుణ్యాల అభివృద్ధి వంటి అంశాలు ఉంటాయి. ఈ కార్యక్రమం కోసం కుదుర్చుకున్న అవగాహన ఒప్పందం (ఎంఓయూ) ప్రపంచ ప్రఖ్యాత టెక్నాలజీ సంస్థల సమక్షంలో సంతకం చేయడం దీని బలమైన పరిశ్రమ అనుసంధానాన్ని సూచిస్తోంది. యూఈఎం కోల్‌కతాతో ఈ భాగస్వామ్యం ద్వారా పెగా సంస్థ తూర్పు భారతదేశంలో తమ అకడమిక్ దృక్పథాన్ని మరింత బలపరచింది. ఇది ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు గ్లోబల్ టెక్ కంపెనీలతో కలిసి ప్రతిభావంతులైన నిపుణులను తయారు చేసే విధానానికి ఆదర్శంగా నిలుస్తోంది.

# మియాపూర్ డివిజన్ సర్వతోముఖాభివృద్ధికి సిద్ధం

- కార్పొరేటర్ ఉప్పలపాటి



**శేరిలింగంపల్లి, ఆగస్టు 06 (జనంసాక్షి) :** మియా పూర్ డివిజన్ సర్వతోముఖాభివృద్ధికి తన సంపూర్ణ మద్దతు ఉంటుందని, అభివృద్ధి కార్యక్రమాల విషయం లో ఎల్లప్పుడూ సంసిద్ధమేనని మియాపూర్ డివిజన్ కా ర్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పేర్కొన్నారు. డివిజన్ పరిధి పటేల్ చెరువు నుండి చందానగర్ డివిజన్ పరిధికి సంబంధించిన గంగారం చెరువు వరకు నూతనంగా నిర్మించ తలపెట్టిన వరద నీటి కాలువ నిర్మాణ ప్రాంతాలను ఎస్ఎన్డిపి అధికారులు, చందానగర్ డివిజన్ సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డితో కలసి బుధవారం కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భ ంగా శ్రీకాంత్ మాట్లాడుతూ... మియాపూర్ డివిజన్ పరిధి పటేల్ చెరువు నుండి చందానగర్ డివిజన్ పరిధి గంగారం చెరువు వరకు వరద ముంపు సమస్య శాశ్వత పరిష్కారం కొరకై చేపట్టిన వరదనీటి కాల్వ నిర్మాణం పనులను వేగంగా పూర్తి చేయాలని, ఇందు లో భాగంగానే నాణ్యత, వేగంతో కూడిన పనుల నిమిత్తమే వరదనీటి కాలువ ప్రభావిత ప్రాంతాల నుసైతం ఎస్ఎన్డిపి అధికారులతో కలసి పరిశీలిం చడం జరిగిందన్నారు. వరదనీటి కాల్వ నిర్మాణం పనులు త్వరలో ప్రారంభించి అంతే వేగంగా పూర్తిచేసి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా, లోతట్టు ప్రాంతాల ముంపు సమస్య లేకుండా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఉప్పలపాటి కోరారు. వరదనీటి కాలువ పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబా టులోకి తీసుకొని రావలసిన అవసరం ఉందని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా అన్నిర కాల చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నో సంవత్సరాల వరదనీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేయడం జరుగుతుం దని, మియా పూర్ డివిజన్, చందనగర్ డివిజన్ పరిధిలోని చుట్టు పక్కల కాలనీ వాసులకు, వాహనదారులకు లబ్ధి చేకూరుతుందని కార్పొరేటర్ ఉప్పలపాటి స్పష్టం చేశారు. మియాపూర్ డివిజన్ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రజా పతుల కమిటీ చైర్మన్ ఆరెకపూడిగాంధీ సహకారంతో నిరంతరం కృషి చేయడం జరుగుతుందని, ప్రజలకు అన్ని రకాల మౌళికవసతుల కల్పనపై ప్రత్యేక దృష్టిని సారిస్తామన్నారు. ఎక్కడ ఎలాంటి సమస్య తలెత్తకు ండా చూస్తామని ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాం త్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎన్డిపి డి.ఈ ధీరజ్, స్థానిక నాయకులు సందీప్ రెడ్డి, పాల్గొన్నారు.

## ఘనంగా సుష్మాస్వరాజ్ వర్ధంతి వేడుకలు



**చేవెళ్ల,ఆగస్టు 06 (జనంసాక్షి):** కేంద్ర మంత్రిగా సుష్మాస్వరాజ్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణియం అని బీజేపీ చేవెళ్ల పట్టణ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి తెలిపారు. బుధవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో దివంగత కేంద్ర మంత్రి సుష్మాస్వరాజ్ వర్ధంతిని పురస్కరించుకుని దివంగత సుష్మాస్వరాజ్ చిత్రపటానికి పూలతో ఘనంగా నివాళ్లు ఆర్పించారు. ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూ... సుష్మాస్వరాజ్ బీ జేపీ పార్టీకి తీరనిలోటు అని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో సుష్మాస్వరాజ్ కీలకంగా వ్యవ హరిం చారని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల్లో చిన్నమ్మగా సుష్మాస్వరాజ్ చెరగని ముద్రవేసుకున్నారని చెప్పారు. సుష్మాస్వరాజ్ ఆశయాలను బీజేపీ పార్టీ కొనసాగిస్తుం దన్నా రు. ఈ కార్యక్రమంలో శంకర్ గౌడ్, దేవుని శర్వలింగం, ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఆశోక్, శ్రీకాంత్ రెడ్డి, జయసింహా రెడ్డి, శ్రీనివాస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## టెరాసో రీటర్న్స్ హైదరాబాద్‌లో కొత్త అనుభూతి



**ఖైరతాబాద్, ఆగస్టు 06 (జనంసాక్షి) :** జూబ్లీ హిల్స్‌లోని ప్రతిష్టాత్మక రూఫ్‌టాప్ బార్ 'టెరాసో ది ఇండియన్ సోషల్ బార్' తాజా రూపంలో తిరిగి తెరపైకి వచ్చిందని టెరాసో యజమాని శ్రీ అమన్ చ్కెనానీ తెలిపారు. శిల్పకళ, శ్రద్ధతో కూడిన డిజైన్, వినూత్నమైన వంటకాలతో ఈ ప్రాంగణం ఇప్పుడు నగరానికి ఒక ప్రత్యేకమైన సోషల్ హబ్‌గా మారిందన్నారు. నూతన స్వరూపంలో 'టెరాసో' భారతీయ సంస్కృతి రుచులను ఆధునికతతో మిళితం చేస్తూ, ప్రతి సందర్శకుడికీ ఒక ప్రత్యేక అనుభూతి ని కలిగించేందుకు సిద్ధమైంది. ఇక్కడి ఫుడ్ మెనూలో భారతీయ సాంప్రదాయ వంటలు మాత్రమే కాదు, ప్రపంచ స్థాయి ఫ్యూజన్ వంటకాలు కూడా ఉన్నాయన్నారు. అలాగే, పైకి చూస్తే కనిపించే ఆకా శపు అంశాల నుంచి స్ఫూర్తి పొందిన ప్రత్యేకమైన కాక్‌టెయిల్‌ల మెనూ అందించనుందని చెప్పారు. క్లాసీ బిజినెస్ లంచ్‌లు కావాలన్నా, ఫ్రెండ్స్‌తో చిట్ చాట్ కావాలన్నా, డేట్ నైట్ అయినా ప్రతి సంద ర్భానికీ టెరాసో పరిపూర్ణమైన ప్రదేశం అన్నారు.

# రైల్వేస్టేషన్ల పరిధిలో బ్యాటరీ స్వాపింగ్ కేంద్రాలు

- చేతులు కలిపిన భారతీయ రైల్వేలు, ఇండోఫాస్ట్ ఎనర్జీ




**ఖైరతాబాద్, ఆగస్ట్ 06 (జనంసాక్షి) :** దేశంలో ప్రముఖ బ్యాటరీ స్వాపింగ్ ప్రొవైడర్ అయిన ఇండోఫాస్ట్ ఎనర్జీతో భారతీయ రైల్వేశాఖ చేతులు కలిపింది. ఇంధన దిగ్గజం అయిన ఇండియన్ ఆయిల్, సుస్థిర మొబిలిటీ సంస్థ అయిన సన్ మొబిలిటీ లతో 50-50 జాయింట్ వెంచర్ ఏర్పా టు చేసి, హైదరాబాద్, సికింద్రాబాద్ డివిజన్లలోని కీలక రైల్వేస్టేషన్ల వద్ద అత్యాధునిక బ్యాటరీ స్వా పింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నారు. ఈ భాగస్వా మ్యం కింద ఇప్పటికే 25 రైల్వేస్టేషన్ల పరిధిలో మొ త్తం 80 స్వాపింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. వీటి లో 56 స్వాపింగ్ స్టేషన్లు సికింద్రాబాద్ డివిజన్‌లో ను, మరో 24 హైదరాబాద్ డివిజన్‌లోను ఉన్నా యి. రాబోయే మూడు నెలల్లో ఇంకో 40 స్వాపింగ్ స్టేషన్లనూ ఏర్పాటు చేయనున్నారు. కేంద్ర ప్రభు త్వం తలపెట్టిన స్వచ్ఛ ఇంధన మిషన్‌కు తోడ్పా టు అందించి, విద్యుత్ వాహనాల వాడకాన్ని మరింత ప్రోత్సహించేందుకు ఈ చొరవ ఎంతగానో ఉపయోగపడనుంది. ఈ సందర్భంగా ఇండోఫాస్ట్ ఎనర్జీ సీఈఓ అనంత్ బద్జాత్య మాట్లాడుతూ భారతీయ రైల్వేశాఖతో భాగస్వామ్యం పొందడం గర్వకారణం అన్నారు. రాబోయే మూడేళ్లలో 40 నగరాల్లో 10వేల స్వాపింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలన్నది ఇండోఫాస్ట్ ఎనర్జీ లక్ష్యం అన్నారు. తద్వారా మెరుపు వేగంతో 10 లక్షల మంది ఈవీ వాడకం దారులు తమ బ్యాటరీలను మార్చుకుని చక్కగా వెళ్లిపోవచ్చున్నారు. దక్షిణ మధ్య రైల్వే డివిజనల్ రైల్వే మేనేజర్(డీఆర్ఎం) ఆర్.గోపా లకృష్ణన్ మాట్లాడుతూ దక్షిణ మధ్యరైల్వేతో తొలిసారిగా ఇండోఫాస్ట్ ఎనర్జీతో కుదిరిన ఈ భాగస్వామ్యం స్వచ్ఛమైన, సమర్థమైన రవాణా వ్యవస్థను అందించడంలో గొప్ప ముందడుగని అన్నారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

- ప్రొ.జయశంకర్ సార్ ఆదర్శవంతమైన ఆలోచన విధానాన్ని,ఆశయాలను భవిష్యత్ తరాలకు అందించాలి
- తెలంగాణ జన సమితి తాండూరు కన్వీనర్ సాంబురు సోమశేఖర్



**తాండూరు అగస్టు 6(జనంసాక్షి):** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొ. జయశంకర్ సార్ జయంతి సందర్భంగా తెలంగాణ జన సమితి, విద్యావంతుల వేదిక ,వివిధ రాజకీయ పార్టీల, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో తాండూరు ఇందిరా చౌక్ వద్ద గల జయంశంకర్ సార్ విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సంధర్బంగా జనసమితి నాయకులు సాంబురు సోమశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకై సాగిన ఉద్యమం జయశంకర్ సార్ మార్గదర్శనంలోనే జరిగింది,ఆయన లేకుంటే తెలంగాణ ఉద్యమం లేదు, తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతకై గల్లీ నుండి ఢిల్లీ వరకు భావజాల వ్యాప్తి చేసిన చైతన్య మూర్తి జయశంకర్ సార్. నిరంతరం ఆయన ఆలోచన విధానాన్ని భవిష్యత్ తరాలకు అందించడానికి కృషి చేస్తామని, తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని ప్రపంచం ముందు ఉంచిన జ్ఞాని జయశంకర్ సార్.తెలంగాణ ప్రజల హక్కుల సాధనకై పోరాటానికై స్ఫూర్తినిచ్చిన ఉద్యమ చైతన్యమూర్తి, ఆయన కలలు కన్న ప్రజాస్వామిక తెలంగాణ సాధనకై ప్రభుత్వాలు కృషి చేయాలి లేదంటే పోరాటం తప్పదని ఆయన హెచ్చరించారు.తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజం విజయ్ కుమార్ మాట్లాడుతూ జయశంకర్ సార్ ఆశయాలు నేటి తరానికి అనుసరనియ్యం అని, తెలంగాణ ప్రభుత్వం జయశంకర్ సార్ ఆశయాలకు అనుగుణంగా పాలన చేయాలని, గత ప్రభుత్వం చేసిన తప్పిదాలు చేస్తే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని, ప్రజాస్వామిక హక్కుల సాధనకై పోరాటాన్ని కొనసాగిస్తామని ఆయన అన్నారు.విద్యావంతుల వేదిక నాయకులు పర్యాద రామకృష్ణ మాట్లాడుతూ జయశంకర్ సార్ స్ఫూర్తివంతమైన జీవిత చరిత్ర విద్యార్థులకు బోధించాలి తద్వారా ఆయన ఆలోచన విధానం నేటి తరానికి చేరుతుం దన్నారు.ఆయన ఆదర్శవంతమైన జీవన విధానం నేటి తరం ఆదర్శంగా తీసుకుంటుందని అన్నారు.బీజేపీ నాయకులు బంటారం భద్రేశ్వర్‌లి మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవశ్యకతను అందరికీ అర్థమయ్యేలా వివరించి ప్రజల్ని చైతన్యపరిచి,స్వరాష్ట్ర సాధన ఉద్యమనిర్మాణం చేసిన పోరాట దిక్సుచి జయశంకర్ సార్ ఆయన ఆశయాలకు అనుగుణంగా యావత్ తెలంగాణ సబ్బండ వర్గాలు ప్రజల అభ్యున్నతికి పాలకులు కృషి చేయాలి అని ఆయన అన్నారు.సిఐటియు నాయకులు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా పేదల బతుకులు మారడం లేదని, జయశంకర్ సార్ స్ఫూర్తితో పేద ప్రజలకు ప్రభుత్వ ఫలాలు దక్కి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో రిటైర్డ్ జిల్లా యువజనుల సర్వీసుల అధికారి హన్మంత్ రావు,బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ చారి, టిపిఎల్ఎఫ్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, సి. విజయ్ కుమార్, జీలకర రవీందర్,నూరుద్దీన్, జనసమితి నాయకులు గౌరి, పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**హయత్ నగర్, ఆగస్టు 6 (జనంసాక్షి):** హయత్ నగర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల రాజనీతి శాస్త్ర విభాగం, ఎన్ఎస్ఎస్ యూనిట్ల సంయుక్త ఆధ్వర్యం లో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 91వ జయంతి ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. సురేష్ బాబు చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భం గా డాక్టర్ పి సురేష్ బాబు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతానికి అన్ని రకాలుగా జరుగుతున్నటువంటి అన్యాయాలను గుర్తించి వాటన్నింటినీ పరిష్కరించుకోవడానికి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే పరిష్కారమని భావించి తెలంగాణ సమాజాన్ని చైతన్యపరిచిన గొప్ప మహోన్నత వ్యక్తి అని ఆయన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సి పాల్ శ్రీనివాస్ రెడ్డి, అకాడమిక్ కో ఆర్డినేటర్ డాక్టర్ బి.నరసింహ, రాజనీతి శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ డి.శ్రీపతి నాయుడు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఇ.యాదగిరి రెడ్డి, డాక్టర్ ఎస్.శారదా దేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

## మోత్కూర్ ప్రాథమిక పాఠశాలలో ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు



**దోమ ఆగస్ట్ 06 (జనంసాక్షి) :** వికారాబాద్ జిల్లా దోమ మండలం ఎంపీపీస్ మోత్కూర్‌లో ఈ రోజు ప్రముఖ విద్యావేత్త, తెలంగాణ ఉద్యమ పితామహుడు ఆచార్య జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపా ధ్యాయులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రసంగించిన ఉపాధ్యా యులు ఆచార్య జయశంకర్ జీవిత చరిత్ర, తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన పోషించిన కీలక పాత్ర, విద్యా రంగంలో చేసిన సేవలను వివరించారు. విద్యా ర్థులు ఆయనపై కవితలు, వ్యాసాలు, పాటలు ప్రదర్శించి గౌరవం తెలిపారు. చివరగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బందికి ప్రధానోపాధ్యాయులు ధన్యవాదాలు తెలిపారు...

## కొత్తపల్లిలో ఎంపీ నిధులతో బోరు ప్రారంభం

- బిజెపి మండల అధ్యక్షులు బొంగు మల్లేశం



**దోమ ఆగస్ట్ 06 (జనంసాక్షి):** దోమ మండలం కొత్తపల్లి గ్రామంలో తాగునీటి అవసరాల కోసం ఎంపీ ల్యాండ్స్ నుంచి చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి నిధులు మంజూరు చేయడం జరిగిందనీ మండల బిజెపి మండల అధ్యక్షులు బొంగు మల్లేశం తెలిపారు. ఈ సందర్భంగా బుధ వారం కొత్తపల్లి గ్రామంలో నూతన బోర్ బావి త్రవ్వకాన్ని బిజెపి నాయకులు ప్రారంభించారు. ప్రజా అవసరాల నిమిత్తం కోరగానే స్పందించిన ఎంపీకి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపి, హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు భట్టొళ్ల మహిపాల్, కార్యకర్తలు శ్రీశైలం, మదవులు,బాలరాజ్, గ్రామ పెద్దలు బోయిని చెన్నయ్య కుర్వ బీరప్ప కొండప్ప మల్లయ్య పాల్గొన్నారు.

## దొడ్డిదారిన ముస్లింలకు రిజర్వేషన్లు ఇస్తున్నారు



**హైదరాబాద్ (జనంసాక్షి) :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం దొడ్డి దారిన ముస్లింలకు 10శాతం రిజర్వేషన్ ఈ 42 శాతంలోనే 10శాతం ఇస్తున్నదని, దీనికి వ్యతిరేకంగా భారతీయ జనతా పార్టీ పోరాడుతున్నదని బిజెపి గోల్కొండ జిల్లా అధ్యక్షులు ఉమా మహేందర్, బిజెపి ఓబీసీ మోర్చా అధ్యక్షులు చెరుకుల ఉదయ్ అన్నారు. ఈ మేరకు నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. జియాగూడ బీజేపీ కార్పొరేటర్ బోని దర్శన్, ఎస్సీ మూర్చ అధ్యక్షులు రాజేందర్ డిగన్, బిజెపి ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి కట్ట నర్సింగ్ రావు, బీజేవైఎం జిల్లా కార్యదర్శి మనీష్ జాయిన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మండల అధ్యక్షుడు ప్రభు శంకర్ మృతి



**తాండూరు అగస్టు 6(జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా తాండూరు మండల బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు ప్రభు శంకర్ అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం తాండూరు మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా కొనసాగుతున్న ప్రభు శంకర్ స్వర్గస్తులయ్యారు. గత కొన్ని రోజులుగా ఆయన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఈ క్రమంలో ఆరోగ్య పరిస్థితి విషమించడంతో బుధవారం మృతి చెందారు. ఈ విష యం తెలుసుకున్న బీజేపీ నేతలు విచారం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం అందించా లని భగవంతున్ని ప్రార్థించారు.

## ఎంపీడీవో కార్యాలయంలో జయశంకర్ జయంతి వేడుకలు



**కొడంగల్, ఆగస్టు 06 (జనంసాక్షి):** ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ ఉషశ్రీ మేడం మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి జీవితాన్ని అర్పించిన గొప్పవ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని అన్నారు. తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమంలో వివిధ రంగాల మేధావులను, ఉద్యోగ, వ్యాపారులను, విద్యార్థులను ఒక్క తాటిపైకి తీసుకురావడంలో కీలకపాత్ర పోషించారన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ కృష్ణారెడ్డి, ఏపీఓ రాములు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు



**బొంరాస్ పేట, ఆగస్టు 6 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ఏర్పుమళ్ళ ప్రాథమికోన్నత పాఠశాలలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం ముందస్తు రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.నేను నీకు రక్ష నువ్వు నాకు రక్ష మనమిద్దరం దేశానికి రక్ష అనే నినాదంతో విద్యార్థులు ఒకరినొకరు రాఖీలు కట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన బిఆర్ఎస్ నాయకులు




**కుత్బుల్లాపూర్ ఆగస్టు 6 (జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ ఎమ్మెల్యే కార్యాలయంలో నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 94 మంది అర్హులకు 33 లక్షల 59 వేల రూపాయల విలువ గల చెక్కులను డివి జన్ కార్పొరేటర్లు,టిఆర్ఎస్ నాయకులు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య ఖర్చులు భరించలేని అర్హులైన ప్రతి ఒక్కరు సీఎం సహాయ నిధి పథకాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే వివేకానంద సహాయ సహకారాలతో అర్హులందరికీ ముఖ్యమంత్రి సహాయనిధి పథకము అందడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజు యాదవ్, జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్, సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మహమ్మద్ రఫీ, సురేష్ రెడ్డి, కేఎం గౌరీష్, దూదిమెట్ల సోమేష్ యాదవ్, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, రుద్రా అశోక్, ఎరువ శంకరయ్య, పుప్పాల భాస్కర్, శ్రీకాంత్, కొంపల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు సంగీతా రెడ్డి, బాక్స్ డైరెక్టర్ పరిష శ్రీనివాస్ యాదవ్, వేణు యాదవ్, కుంట సిద్ధిరాములు, కస్తూరి బాలరాజ్, కమలాకర్, నరేందర్ రెడ్డి, సత్తిరెడ్డి పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమానికి శక్తి నిచ్చిన మేధావి జయశంకర్ సార్

- బీసీలకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలని చాటి చెప్పిన మహానేత
- ఆయన పోరాటం అనేక తరాలకు స్ఫూర్తి
- జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్



**తాండూరు అగస్టు 6(జనంసాక్షి):** తెలంగాణ ఉద్యమానికి శక్తినిచ్చిన మేధావి తెలంగాణ ఆత్మగౌరవానికి నిలువెత్తు ప్రతీక ఉద్యమ తేజం బిసి బిడ్డ ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు తాండూర్ నియోజకవర్గ కన్వీనర్ కందుకూరి రాజ్ కుమార్ పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా బుధవారం ఆయన విగ్రహా నికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ జయశంకర్ కేవలం ఉద్యమ నాయకుడు కాదు తెలంగాణ రాష్ట్రాన్ని బడుగు, బలహీన వర్గాలకి ఉపయోగపడేలా తీర్చిదిద్దాలన్న దృఢ సంకల్పంతో పని చేసిన మేధోవంతుడు. ఆయన కలలు కన్న తెలంగాణలో బీసీ వర్గాలకు సముచిత ప్రాధాన్యం ఉండాలని, నిఅన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలని స్పష్టంగా పేర్కొన్నాడని రాజ్ కుమార్ అన్నారు.ప్రొఫెసర్ జయశంకర్ అనేక సందర్భాల్లో బీసీల స్థితిగ తులను విశ్లేషించి, వారి జీవితాల్లో తార్కికమైన మార్పు కోసం ప్రభుత్వ విధానాలు రూపకల్పన చేయాలని పలు సూచనలు చేశారు,ప్రొ. జయశంకర్ చూపిన మార్గం సామాజిక న్యాయం, ప్రాంతీయ సమతుల్యత, వెనుకబడిన వర్గాల సమగ్ర అభివృద్ధి. ఆ ఆశయాలను పునఃస్మరించుకుం టూ,బీసీ హక్కుల సాధన కోసం నిరంతరంగా పని చేయడమే ఆయనకు నిజమైన గౌరవం అన్నారు.

## మురహరి పల్లి డబల్ బెడ్ రూంల మౌళిక వసతులు కల్పించి వెంటనే అప్పజెప్పాలి



**శామీర్ పేట్ (జనంసాక్షి):** ప్రభుత్వ డబల్ బెడ్ రూంల మౌళిక వసతులు వెంటనే కల్పించి లబ్ధిదారులకు అంద జేయ్యాలని బుధవారం కలక్టరేట్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మురహరిపల్లి డబల్ బెడ్‌రూం లబ్దిదారులం ముషీరాబాద్, సికింద్రాబాద్, నియోజకవర్గం నుంచి మాకు ఇచ్చారు. ఇంత వరకు మాకు ఇచ్చి 2 సంవత్సరాలు అవుతుంది, ఇప్పటికి నీళ్లు, కరెంట్, లిఫ్ట్ పనులు పూర్తి కాలేదు మాకు డిశంబర్ లో ఇస్తాము మే లో ఇస్తామంటూ కాకమ్మ కథలు చెప్తున్నారు . ఇప్పుడు ఆగస్టు కీ ఇస్తాము అంటున్నారు .అందుకే మాకు ఎప్పటి వరకు ఇస్తారనేది తెలియడం లేదు అందుకే దయ చేసి మాకు ఎప్పటి వరకు ఇస్తారో తెలియజేయ్యా లని కోరారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు వీరందర్, లక్ష్మీపాతి, చెంద్రశేఖర్, విశ్వనాథ్, నిఖిల్, పూరషోత్తం, దయమని, సుజాత, సూర్య,పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఏపీఎం వెంకన్నకు ఘన సన్మానం



**కొడంగల్ ,ఆగస్టు 06 (జనంసాక్షి):** కొడంగల్ ఎంపీడీవో కార్యాలయంలో మీటింగ్ హాలో బదిలీపై వెళ్తున్న ఏపీఎం వెంకన్న ఆత్మీయ సమ్మేళన సభ నిర్వహించడం జరిగింది. ఏపీఎం వెంకన్న ను మహిళా మండల అధ్యక్షురాలు, సీసీలు వివోఏలు పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతు ఏపిఎం వెంకన్న చేసిన సేవలను కొనియాడారు. కొడంగల్ మండలం నూతన ఏపీఎం గోపాల్ ను ఘనంగా శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉషాశ్రీ, మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్ముఖ్, ఏపీఎం గోపాల్, ఏపీవో రాములు,సీసీలు విఓఏలు పాల్గొన్నారు .

## గ్రామపంచాయతీలు గ్రంధాలయాల పన్ను వెంటనే చెల్లించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్



**వికారాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 6 (జనంసాక్షి):** గ్రంథాలయాలను అభివృద్ధిపరిచేందుకు గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలు గ్రంథాలయ పన్ను తప్పనిసరిగా చెల్లించాలని జిల్లా అదనపు కలెక్టర్ ఎం.సుధీర్ అధికారులను ఆదేశించారు. బుధవారం గ్రంథాలయ పన్ను వసూలు కమిటీతో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) తన ఛాంబర్ లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రంథాలయ సంస్థలకు ప్రధాన ఆదాయ వనరులు గ్రంథాలయ పన్ను మాత్రమేనని, పన్నుల వసూలు ను బట్టి జిల్లాలో అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలోని మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీ లు చెల్లించాల్సిన గ్రంథాలయ పన్నులను సకాలంలో చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. అదేవిధంగా గత 5 సంవత్సరాలుగా చెల్లించాల్సిన గ్రంథాలయ బకాయి పన్నును చెల్లించే దిశగా అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆయన సూచించారు. గ్రంథాలయాలను జ్ఞానాన్ని పెంపొందించే దిశగా తీర్చిదిద్దాలని, భవిష్యత్ తరాలకు కూడా ఎంతగానో ఉపయోగపడే విధంగా గ్రంథాలయాలను తీర్చిదిద్దాలని ఆయన తెలిపారు. అధికారులు గ్రంథాలయాలను సందర్శిస్తూ అవసరాల మేరకు పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను సమకూర్చేందుకు తమ తోడుపాటు అందించాలని ఆయన తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, జిల్లా ఆడిట్ అధికారి శ్రీనివాస్ బాబు, గ్రంథాలయ కార్యదర్శి సురేష్, మున్సిపల్ కమిషనర్లు బలరాం నాయక్, విక్రమ్ సింహారెడ్డి, వెంకటయ్య లు పాల్గొన్నారు.

## అత్యుత్తమ పోషకాహారం 'తల్లి పాలు'తో శిశువుకు ఆరోగ్యం

- అపోలో క్రెడిల్, చిల్డ్రన్స్ హాస్పిటల్ డాక్టర్ జాస్మిన్ రథ్



**హైదరాబాద్ ఆగస్టు 6 (జనంసాక్షి):** తల్లిపాలు శిశువుకు ఆరోగ్యకరమని అపోలో క్రెడిల్, చిల్డ్రన్స్ హాస్పిటల్ (కొండాపూర్) సీనియర్ కన్సల్టెంట్ – ప్రసూతి, గైనకాలజీ, లాప్రోస్కోపీ, రోబోటిక్ సర్జన్ డాక్టర్ జాస్మిన్ రథ్ తెలిపారు. ఇది ప్రకృతి సిద్ధమైన ప్రక్రియ అన్నారు. ఇది అత్యుత్తమ పోషకాహారమన్నారు. శిశువులలో రోగనిరోధక శక్తిని పెంచుతుందన్నారు. ఇది ఒక సహజమైన ప్రక్రియ అయినా, అనేక సవాళ్లతో కూడి ఉంటుందన్నారు. ఈ ప్రయాణం తల్లుల్లో ఆందోళన, అనిశ్చితి భావాలు కలిగించవచ్చన్నారు. అయితే, ఈ సవాళ్లను అర్థం చేసుకోవడం ద్వారా ఈ ప్రయాణాన్ని సాఫీగా మార్చవచ్చన్నారు. తల్లులు అనేక శారీరక సమస్యలను ఎదుర్కొంటారన్నారు. వీటిలో నొప్పి, పగిలిన నిప్పిల్స్ ముఖ్యమైనవన్నారు. బిడ్డకు సరైన రీతిలో పాలు పట్టకపోవడం, పొరపాటు భంగిమ కారణంగా కలుగుతాయన్నారు. ఈ నొప్పులు తల్లిని ఒత్తిడికి గురి చేస్తాయన్నారు. పాలు పట్టడం ఆపేయాలన్న కఠిన నిర్ణయానికి దారి తీయవచ్చన్నారు. తల్లిపాలు అధికంగా ఉత్పత్తి కావడం వల్ల చనువులు గట్టిగా మారుతాయన్నారు. ఇది నొప్పిని కలిగిస్తుందన్నారు. సాధారణంగా శిశువు పుట్టిన మొదటి వారంలో జరుగుతుందన్నారు. ఇది తల్లి శరీరం బిడ్డ అవసరాలకు అనుగుణంగా మార్చుకుంటున్న సమయం అన్నారు. ఈ సమయంలో పాలనాళాల మూసుకుపోవడంతో మాస్టైటిస్ అనే పరిస్థితికి దారి తీస్తుందన్నారు. ఇది తీవ్రమైన నొప్పిని కలిగిస్తుందన్నారు.

## శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

- కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్, ఆగస్టు 06 (జనంసాక్షి):** హయత్‌నగర్, కుంట్లూర్ రోడ్, నయారా పెట్రోల్ పంప్ వెనుక భాగంలో సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వికలాంగుల, యువతీ, యువకుల సాధికారత కోసం ట్రెయిన్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిక్షణా కేంద్రాన్ని, ట్రెయిన్ ట్రస్టు సీఈఓ అమిషా ప్రభు, స్థానిక హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, గడ్డి అన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై, రిబ్బన్ కట్ చేసి, శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికలాంగులు, సామాజికంగా వెనుకబడిన యువతీ యువ కులకు ఉపాధి ఆధారిత శిక్షణ ఇవ్వడం వల్ల వారి జీవన ప్రమాణాలు మెరుగవుతాయి. ఈ విధమైన శిక్షణా కేంద్రాలు విద్య, ఉద్యోగ అవకాశాలు అందించడంతో పాటు, నూతన ఆవిష్కరణలకు దారితీ స్తాయని వారు తెలిపారు. ట్రెయిన్ ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలకు నా పూర్తి మద్దతు ఉంటుం దనివారు అన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరు ఈ అవకాశాలను వినియోగిం చుకో వాలి వారు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ ఫౌండర్ శ్రీనివాస్, నరసింహ, దీక్ష, ట్రెయిన్ ట్రస్ట్ సిబ్బంది అఖిల్, శిరీష, ఉపేందర్, రాజశేఖర్, పవన్, సుమిత, దీపిక, వినయ్, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల పెండింగ్ వేతనం వెంటనే విడుదల చేయాలి

- ఆశా వర్కర్ల మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేవతి కళ్యాణి
- మల్లాపూర్ అంబేద్కర్ భవన్‌లో ఆశా వర్కర్ల నిరసన



**నాచారం (జనంసాక్షి):** ఆశా వర్కర్లు పెండింగ్ లో ఉన్న వేతనం వెంటనే విడుదల చేయాలని మేడ్చల్ జిల్లా ఆశా వర్కర్ల యూనియన్ ప్రధాన కార్యదర్శి రేవతి కళ్యాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మల్లాపూర్ లోని అంబేద్కర్ భవన్ లో వేతనం వెంటనే విడుదల చేయాలని ఆశ వర్కర్లు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రేవతి కళ్యాణి మాట్లాడుతూ.. వేతనాలు సమయానికి రాకుండా పెండింగ్‌లో ఉంచడం వల్లన తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. ప్రభుత్వ పథకాల ను ఇంటింటికి తీసుకెళుతున్న మహిళలు, ప్రసూతి సేవలతో పాటు ఆరోగ్య కార్యకలాపాల్లో కీలకంగా పనిచేస్తున్నా, తమ కష్టానికి కనీస వేతనం 18వేలు ఇవ్వకపోగా, ఇచ్చే ఆరకోర వేతనాలు కూడా సమయానికి ఇవ్వకపోవడం బాధాకరం అన్నారు. కరోనా సమయంలోనూ, డెంగ్యూ, మలేరియా సీజన్‌లోనూ మేమే ముందుండి పనిచేశాం. అయినా కూడా మాకు కనీస వేతనం ఇవ్వకుండా ప్రభుత్వం గడిపేస్తోంది. మాకు పని ఉంది, పేరు ఉంది... కానీ వేతనం లేదన్నారు. ఆశా వర్కర్లకు ఫిక్స్డ్ వేతనం 18000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పలువురు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## పాఠశాలలో ఫ్యాడ్స్ నోట్ బుక్స్ పంపిణీ

- మండల విద్యాధికారి వెంకట్



**దోమ ఆగస్ట్ 06 (జనంసాక్షి):** ఈ రోజు జడ్.పి.హెచ్.ఎస్ కిష్టాపూర్, పిఎస్ కిష్టాపూర్, పిఎస్ పలుగుతాండ, పిఎస్ కె కె తండా ,పీస్ ఐలాబాద్ తండా పాఠశాలలో(టిచ్‌ఫర్‌చేంజ్) ఎన్జీ వో అనిత మేడం హైదరాబాద్ నుండి వచ్చి నోట్ బుక్ ప్యాడ్ లను డోనేట్ చేశారు. 5 పాఠశాలలో నోట్ బుక్స్ ప్యాడ్స్ ను ఇచ్చి నం దుకు టిచ్ ఫర్ చేంజ్ సంస్థ వారికి దోమ మండల విద్యా ధికారి వెంకట్ మండల విద్యశాఖ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే దోమ మండలం లో అనేక పాఠశాలలో చాలా మంది నిరుపేద విద్యార్థులు తల్లిదండ్రులు లేని పిల్లలు ఉన్నారు. వారికి కూడా మీ ఎన్జీవో ద్వారా సహాయం చేయాలన్నారు. టిచ్ ఫర్ చేంజ్ సంస్థ ఎన్జీవో అనిత మేడం మాట్లాడుతూ దోమ మండలం లో ఉన్న మిగితా వెనుకబడిన పాఠశాలలకు కూడా మా ఎన్జీవో ద్వారా సహాయం చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో కిష్టాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు లాల్య నాయక్, ,గ్రామ పెద్దలు శేషారెడ్డి దాసరి రాములు, ,కిష్టాపూర్ పలుగుతాండ ప్రధానోపాధ్యాయులు జలలోద్దీన్, కెకెతండా ప్రధానోపాధ్యా యులు అక్రమ్, కాంప్లెక్స్ సిఅర్‌పి రెడ్యానాయక్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం

- చౌదర్పల్లిలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**బొంరాస్ పేట, ఆగస్టు 6(జనంసాక్షి):** తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా చౌదరి పల్లి అంగన్వాడి కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలను అంగన్వాడీ టీచర్ చంద్రకళ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు బాలింతలకు తల్లిపాల యొక్క ప్రాముఖ్యతను పల్లెదవాఖాన వైద్యదికారి మంజులతో కలిసి వివరించారు. తల్లిపాలు అమృతం కన్నా గొప్పవని తల్లిపాలతో బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుంద న్నారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం జయమ్మ,ఆశా కార్యకర్తలు విజయలక్ష్మి, సుజాత ఉన్నారు.